ప్రజాశక్తి

శనివారం 24 ఆగస్టు 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

గ్రామ సభలకు మిశ్రమ స్పందన

గుంటూరు జిల్లా కొల్లిపర మండలం వల్లభాపురం సభలో పాల్గొన్న మంత్రి నాదెండ్ల మనోహర్

- సమస్యలను ఏకరవుపెట్టిన జనం - వినతుల సమర్పణ
- రాజకీయ ఉపన్యాసాలకే నాయకులు పరిమితం
- ఎజెండా వివరించి మమ అనిపించిన యంత్రాంగం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గ్రామాల్లో చేపట్టవలసిన మౌలిక వసతుల కల్పనకు రూపొందించాల్సిన వార్షిక ప్రణాళికపై నిర్వహించాల్సిన గ్రామ సభలు గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ప్రణాళిక బద్ధంగా జరగలేదన్న విమర్శలు వచ్చాయి. సభలకు ప్రజల నుంచి మిశ్రమ స్పందన లభించింది. ప్రభుత్వం రూపొందించిన సిటిజన్ నాలెడ్జ్ బోర్డులోని అంశాలపై కూడా పూర్తిస్థాయిలో చర్చ జరపలేదు. రాజకీయాలకు అతీతంగా గ్రామాల్లో మెజార్టీ ప్రజలు హాజరు, చేపట్టాల్సిన అభివృద్ధి, ఉపాధి కల్పన, మౌలిక వసతులపై నిర్వహించాల్సిన చర్చ జరగకుండా చాలాచోట్ల విజ్ఞాపనల స్వీకరణ, రాజకీయ ఉపన్యాసాలతో సభలను ముగించారు. గ్రామ సర్పంచ్‌లుగా వైసిపి వారు ఎక్కువ మంది ఉండటంతో టిడిపి వారు హాజరు కాలేదు. వైసిపి సర్పంచ్‌లు హాజరైన చాలాచోట్ల వారు సంతకాలు చేసి వెళ్లిపోయారు.

ప్రధానంగా గ్రామ సభలపై విస్తృత ప్రచారం జరగకపోవడం, కేవలం ఉపాధి హామీ పనులకు సంబంధించిన సభగా భావన కలిగించడంతో ప్రజల భాగస్వామ్యం తక్కువగా కన్పించింది. సభలకు ఎక్కువగా ఉద్యోగులు, అధికారులు, ముఖ్యమైన ప్రజా ప్రతినిధులు హాజరు అయిన ప్రాంతాల్లో వారి అనుచరులు, కొన్ని గ్రామాల్లో ఉపాధి కూలీలు హాజరు కావడం కన్పించింది. ఒక్కో సభ ఒక్కో రీతిలో జరిగింది. కొన్ని గ్రామాల్లో మాత్రం వైసిపికి చెందినవారు కూడా ఎక్కువ సంఖ్యలో పాల్గొని గ్రామంలోని సమస్యలు వివరించారు. టిడిపి సర్పంచ్‌లు ఉన్న గ్రామాల్లో సభలు కొంత మేరకు బాగా జరిగాయి.

గ్రామ సభల్లో తీర్మానం ద్వారానే అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం గుంటూరు,పల్నాడు జిల్లాల్లో 767 గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు. గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రజలకు సంబంధించిన పలు అవసరాలపై తీర్మానం చేసి పనులు చేపట్టాలని నిర్ధేశించినా ప్రజల భాగస్వామ్యం పెంచడంలో అధికార యంత్రాంగం తగిన కృషి చేయలేకపోయింది. గ్రామాల్లో సిమెంటు రోడ్లు, సిమెంటు సైడ్ కాల్వలు, పంట పొలాలలో డొంక రోడ్లు, తారు రోడ్లు, రైతుల పొలాలలో నీటి కుంటలు, కందకాలు నిర్మాణం కోసం, పండ్ల తోటలకు, పశువుల మేతకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు ఎలా వినియోగించుకోవచ్చునో అధికారులు వివరించారు. కొల్లిపర మండలం వల్లభాపురంలో మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తెనాలి రూరల్ మండలం కొలకలూరు సభలో పాల్గొన్నారు. మంగళగిరి మినహా మిగతా అన్ని నియోజకవర్గాల్లో గ్రామ సభలకు స్థానిక శాసన సభ్యులు హాజరయ్యారు. ఎమ్మెల్యేలు ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి గత ఐదేళ్లలో పంచాయతీరాజ్ వ్యవస్థను వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు.

దుగ్గిరాల మండలం మంచికలపూడి సభలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కార్మికుల సమస్యలపై అధికారులకు వినతిపత్రం అందచేశారు. జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ ఉపాధి కార్మికులకు రావాల్సిన బకాయిలు విడుదల చేయాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సంవత్సరానికి వంద రోజులు వచ్చే విధంగా పనులు గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీల గురించి అనేక వాగ్దానాలను ప్రభుత్వం ఫ్లెక్సీ ద్వారా

▶ 2లో

ఎరువుల తయారీదారులతో సమీక్ష నిర్వహిస్తున్న డిఎఒ

ఎరువుల సరఫరాపై డిఎఒ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ఎరువుల సరఫరాపై ప్రముఖ ఎరువుల తయారీదారులతో శుక్రవారం డిఎఒ కార్యాలయంలో జిల్లా వ్యవసాయాధికారి ఎన్.వెంకటేశ్వర్లు శుక్రవారం సమీక్షించారు. సమావేశానికి ఇఫ్‌కో, క్రిబ్‌కో, కోరమండల్, నాగార్జునా, స్పిక్, మంగుళూరు కెమికల్, పిపిఎల్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. సెప్టెంబర్ నెలాఖరు వరకూ యూరియా 14882 మెట్రిక్ టన్నులు, డిఎపి 14601 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ 1250 మెట్రిక్ టన్నులు, పోటాష్ 741 మెట్రిక్ టన్నులు, ఫోస్పట 1013 మెట్రిక్ టన్నులు, మొత్తం 43,757 మెట్రికల్ టన్నులు అవసరం ఉందన్నారు. కాగా ఇప్పటి వరకూ జిల్లాలో 20,110 మెట్రిక్ టన్నులు వివిధ రకాల ఎరువులు సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాలు, ప్రైవేటు డీలర్ల ద్వారా రైతులకు అమ్మకం చేపట్టామన్నారు. జిల్లాలో ప్రస్తుతం యూరియా 13,098 మెట్రిక్ టన్నులు, డిఎపి 3620 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ 16093 మెట్రిక్ టన్నులు, పొటాష్ 582 మెట్రిక్ టన్నులు మొత్తం 34,203 మెట్రిక్ టన్నులు ఎరువులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో సరఫరా చేయాల్సిన ఎరువులపై సమీక్షించారు. ఆగస్టులో ఇప్పటి వరకూ 1650 మెట్రిక్ టన్నుల యూరియా, 2225 మెట్రిక్ టన్నుల డిఎపి జిల్లాకు వచ్చిందన్నారు. మరో 2600 మెట్రిక్ టన్నుల యూరియా, 1300 మెట్రిక్ టన్నుల డిఎపి జిల్లా రానున్నదని తెలిపారు. ఈ ఎరువులు 50 శాతం సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అందుబాటులోకి తేస్తామన్నారు. ఎరువుల లభ్యతపై రైతులు అపోహలు పెట్టుకోవద్దని, ఇతర వివరాలకు స్థానిక వ్యవసాయాధికారులను సంప్రదించాలని డిఎఒ కోరారు.

వక్ఫ్ ఆస్తులను కాజేయడానికే చట్ట సవరణలు

కేంద్ర తెచ్చిన బిల్లుకు టిడిపి మద్దతు ఇవ్వడం అంటే ముస్లిములను మోసం చేయడమే : ఆవాజ్

ప్రజాశక్తి-చిలకలూరిపేట

వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ముస్లిమ్ మైనార్టీలను వక్ఫ్ బోర్డు నుండి తొలగించేలా ఉందని, ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం మైనార్టీల వ్యతిరేక చర్యకు పూనుకుందని అవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఏ.చిష్టి విమర్శించారు. పట్టణానికి శుక్రవారం వచ్చిన ఆయన స్థానిక స్థానిక కళామందిర్ సెంటర్లోని ప్రధాన మసీదులో విలేకర్లతో మాట్లాడారు. ముస్లిమేతరులను వక్ఫ్ కమిటీలలో పెట్టాలని, వారికి కూడా హక్కులు కల్పించాలనటంలో కేంద్ర ప్రభుత్వ కపటత్వం బయట పడిందన్నారు. ముస్లిములపై చిత్తశుద్ధి ఉంటే సచార్ కమిటీ నివేదిక, రంగనాథ్ మిశ్రా కమిషన్ సిఫారసులపై పార్లమెంట్లో పెట్టి చర్చించి అమలు చేయాలని కోరారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ముస్లిములనే లక్ష్యంగా చేసుకొని వారి ఆర్థిక, సాంఘిక, వాణిజ్య, విద్య, బాష, సంస్కృతిపై భౌతిక దాడులకు దిగుతోందని విమర్శించారు. వక్ఫ్ ఆస్తులను, హస్తగతం చేసుకోవడానికి అనేక కుట్ర పూరిత చర్యలకు కేంద్ర ప్రభుత్వం పూనుకుందన్నారు. ఈ బిల్లుకు టిడిపి మద్దతివ్వడం సమంజసం కాదని, నమ్మిన ముస్లిమ్ మైనార్టీలను మోసగించడమేనని విమర్శించారు. ఇప్పటికే వక్ఫ్ ఆస్తులు, భూములను అధికార పార్టీల నాయకులు కబ్జాలకు పాల్పడలేదా? అని ప్రశ్నించారు. విభజించు, పాలించు అనే సూత్రాన్ని కేంద్ర ప్రభుత్వం విడనాడాలని, లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు.

ఎస్సీ, ఎస్టీల కోసం నేడు ప్రత్యేక గ్రీవెన్స్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం శనివారం నిర్వహించే ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. ఉదయం 10 గంటల నుండి పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో ఈ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

కాలం చెల్లిన పురుగు మందులు సీజ్

ప్రజాశక్తి - మేడికొండూరు

పట్టుబడ్డ మందులతో అధికారులు

మండల కేంద్రమైన మేడికొండూరు లోని ఎరువులు, పురుగుమందుల షాపులను వ్యవసాయ శాఖ విజిలెన్స్ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. వాసవి లక్ష్మీ బాలాజీ పెస్టిసైడ్స్ షాపులో కాలం చెల్లిన పురుగు మందులను నిలవ ఉంచినందున వాటి వివరాలను పూర్తిస్థాయిలో రిజిస్ట్రేషన్ చేయకపోవడం వల్ల రూ. 69 వేల విలువగల 52,735 లీటర్ల పురుగుమందులను సీజ్ చేశారు. జయలక్ష్మి జనరల్ స్టోర్స్‌లో ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేని రూ.1.89 లక్షల విలువ చేసే 50.8 లీటర్ల పెస్టిసైడ్స్ విక్రయాలను నిలిపేశారు. తనిఖీల్లో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ వ్యవసాయ శాఖ అధికారి కె.రమణకుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ రామచంద్రయ్య, ఏవో ఎం.నాగరాజు పాల్గొన్నారు.

బదిలీ అయిన సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్

పోలీసు శాఖలో బదిలీలు పూర్తి

నిబద్ధతతో పనిచేయాలని ఎస్‌పి హితవు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పోలీసు శాఖలో ఐదేళ్ల పాటు ఒకే ప్రాంతంలో పనిచేస్తున్న ఎఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుళ్లకు బదిలీ చేస్తూ జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీలు పూర్తయిన అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని స్పందన కాన్ఫరెన్స్ హాల్‌లో బదిలీలపై వెళ్తున్న సిబ్బందితో సమావేశం నిర్వహించిన ఎస్‌పి మాట్లాడుతూ బదిలీపై ఆయా స్టేషనులకు వెళుతున్న పోలీస్ సిబ్బంది నిబద్ధతతో బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. అల్లరి మూకలు, ఆకతాయిలపై తగిన శ్రద్ధ వహించాలన్నారు. గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాల సమాచారం ఉంటే ముందుగా సంబంధిత అధికారులకు తెలియపరిచి వాటిని అరికట్టాలన్నారు. ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నగర ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలగాకుండా సజావుగా ట్రాఫిక్ ఉండేటట్లు చూసుకోవాలన్నారు. సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల పట్ల మర్యాదగా మాట్లాడి వారి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి న్యాయం జరిగేటట్లు చూడాలన్నారు.

జిల్లాస్థాయి స్పేస్ క్విజ్‌లో నారాకోడూరు జెడ్‌పి విద్యార్థులకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి - చేబ్రోలు

నేషనల్ స్పేస్ డే సెలబ్రేషన్స్ సందర్భంగా గుంటూరులో జరిగిన స్పేస్ క్విజ్‌లో మండలంలోని నారాకోడూరు జెడ్‌పి పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించారని హెచ్‌ఎం ఎం.ఏడుకొండలు శుక్రవారం తెలిపారు. 10వ తరగతి విద్యార్థి ఎస్.కె.నస్రీన్, 9వ తరగతి కె .బాల భవ్యశ్రీ, ఎనిమిదో తరగతి కె, హారిక బహుమతులు పొందారని చెప్పారు. విజేతలతోపాటు పాఠశాల సైన్స్ టీచర్ అరుణ కుమారి, గైడ్ టీచర్ దుర్గాబాయిని హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

సిఐకు సిఐటియు సన్మానం

ప్రజాశక్తి - తాడికొండ

సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కె.వాసును సిఐటియు నాయకులు శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షుడు ఎడ్లపల్లి గాంధీ రామ్మోహన్‌రావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన స్వాతంత్ర దినోత్సవాల్లో ముఖ్యమంత్రి చేతుల మీదగా ప్రెసిడెంట్ మెడల్ అందుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కనగాల పూర్ణచంద్రరావు, సిపిఎం మండల కార్యదర్శి చింతల భాస్కరరావు, ఆశా కార్యకర్తలు పిచ్చమ్మ, తహరున్నిసా పాల్గొన్నారు.

కో-ఆపరేటివ్ నూతన శాఖ ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ది. విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ బ్రాంచ్ పరిధిలో రానున్న 5 ఏళ్లలో రూ 100 కోట్ల రూపాయల ఋణాలు ఇచ్చే లక్ష్యంగా పనిచేయుచున్నట్లు విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్, నాఫ్కెబ్ డైరెక్టర్ చలసాని రాఘవేంద్రరావు అన్నారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు, చిరు వ్యాపారులు, చేతివృత్తిదారులు, వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా ఋణాలు ఇవ్వటం ద్వారా ఈ ప్రాంత ప్రగతిలో విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ భాగస్వామ్యం కావాలన్నదే తమ లక్ష్యమన్నారు. శుక్రవారం నరసరావుపేట పట్టణంలోని అరండల్ పేట లో నూతనంగా ఏర్పాటు చేయనున్న ది. విశాఖపట్నం కో - ఆపరేటివ్ బ్యాంక్ 52వ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఛైర్మన్ చలసాని మాట్లాడారు. ఈ సమావేశంలో విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి పి.వి.నరసింహమూర్తి, బ్యాంక్ డైరెక్టర్ చిన్నం కోటేశ్వరరావు, విజయవాడ జోనల్ మేనేజర్ సి.హెచ్. సుబ్రహ్మణ్యం, నరసరావుపేట బ్రాంచ్ మేనేజర్ బంగారుబాబు పాల్గొన్నారు.

దుగ్గిరాల ఎంపిపి రాజీనామా ప్రకటన

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపిపి) దానబోయిన సంతోష రూపవాణి తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం ప్రకటించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె తన నిర్ణయాన్ని ప్రకటించారు. వైసిపికి చెందిన ఆమె 2022 మే 5న బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి గెలవడంతో ఆ పార్టీలో చేరేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఆగస్టు 15వ తేదీన భర్తతో కలిసి నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ పత్రికల్లో ప్రకటనలూ ఇచ్చారు. అయినా ఫలితం రాలేదని తెలిసింది. మండలంలో మొత్తం 18 ఎంపిటిసి స్థానాలు ఉండగా 2022 స్థానిక ఎన్నికల్లో వైసిపికి 8, టిడిపికి 9, జనసేనకు ఒక స్థానం దక్కాయి. బీసీ మహిళకు ఎంపీపీ పదవి కేటాయించగా టిడిపి తరపున గెలిచిన చిలువూరు ఎంపీటీసీ షేక్ జబీన్‌కు ఈ పదవిని దక్కించుకోవలసి ఉండగా ఆమెకు సామాజిక తరగతి ధ్రువపత్రం మంజూరు కాలేదు. ఇందుకు అప్పటి వైసిపి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కారణమేనే విమర్శలు న్నాయి. దీనితో వైసిపి తరపున గెలిచిన రూపవాణి ఎంపీపీగా ఎన్నికయ్యారు.

హెచ్‌ఐవిపై అవగాహన

ప్రజాశక్తి - వినుకొండ : మండలంలోని పిట్టంబండ గ్రామంలో సచివాలయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, హాండ్స్ అఫ్ కంపాషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ లక్ష్మి బాయి ఆధ్వర్యంలో సచివాలయం, ఆషా, అంగన్వాడి, ఎఎన్‌ఎం, గ్రామా ప్రజలకు ఏపీఎస్ఏసిఎస్ వారు రెండు నెలల ఐఈసి ప్రోగ్రాం గురించి వివరించటం జరిగింది. ఈ కార్యక్రమములో హాండ్స్ అఫ్ కంపాషన్ ప్రాజెక్టు మేనేజర్ ఉదయ రాజు, ఓ.ఆర్. డబ్ల్యు.ఎస్ కొండలు, ఆషా,పిఈ రిబ్క, రాజు, విజయ, రేహమత, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

స్పర్ధ 2కె 24 ప్రారంభోత్సవంలో ఛైర్మన్ అధ్యాపక బృందం

వివిఐటిలో 'స్పర్ధ-2కె24' ప్రారంభం

ప్రజాశక్తి - తెనాలి

పెదకాకాని మండలం నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలలో (ఎ.సి.ఎమ్) అసోసియేషన్ ఫర్ కంప్యూటింగ్ మిషనరి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రెండురోజుల పాటు నిర్వహించ తలపెట్టిన స్పర్ధ-2కె24 సాంకేతిక సదస్సును శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 36 కళాశాలల నుండి 210 గ్రూపులు, 4278 మంది విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొననున్నారు. అల్గో అరేనా, ట్రెజర్ ట్రూపర్, గేమ్ ఆఫ్ కోడ్, రిడిల్ ర్యాం పేజ్ వంటి అంశాలలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయనున్నారు. ఈ సదస్సుకు హాజరైన విద్యార్థులకు అత్యాధునిక వర్చువల్ రియాలిటీ సాంకేతికతతో ఆటలు ఆడిస్తున్నారు. వేడులలో భాగంగా సాంకేతిక నైపుణ్యాల పెంపుదల, సామాజిక మాధ్యమాల వినియోగం వంటి అంశాలపై విద్యార్థులకు సదస్సులు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సంస్థ సిర్కానా, ప్రొడక్ట్ డెవలప్మెంట్ టీమ్ లీడ్ డాక్టర్ రాజేష్ బండికళ్ళ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏ.సి.ఎమ్ క్రానికల్ 2024 పుస్తకాన్ని అవిష్కరించారు. డాక్టర్ రాజేష్ మాట్లడుతూ విద్యార్థులు అధునాతన సాంకేతికతను ఎల్లప్పుడూ అందిపుచ్చుకోవాలని అన్నారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టు నూతన సాంకేతితను, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమాలను ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ పర్యవేక్షించారు.

గ్రామ సభలకు మిశ్రమ స్పందన

(మొదటి పేజీ తరువాయి)

తెలియజేసిందని వాటిని చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. క్రోసూరు సభలో స్థానిక ప్రజలు మాట్లాడుతూ గతంలోని ఎన్నోసార్లు గ్రామసభలో చర్చించిన పబ్లిక్ టాయిలెట్ల సమస్య ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం దారుణం అన్నారు. పలు గ్రామాల్లో ప్రజలు స్థానిక సమస్యలను ఏకరవు పెట్టారు. ఫిరంగిపురం మండలం బేతపూడిలో ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, తాగునీరు కుళాయిలు. కరెంటు స్తంభాలు, డ్రెయినేజీ కాల్వలు లేక ఇబ్బంది పడుతున్నామని వినతులు వచ్చాయి. వీధిలైట్లు లేవని, మనిషి చనిపోతే పూడ్చడానికి శ్మశాన స్థలం లేదని, ఎనిమిది నెలల నుండి తడి-పొడి చెత్త సేకరించే బండ్లు రాక ఇళ్లలోని చెత్తను డ్రెయినేజీలో పడటం వలన మురుగునీరు బయటకు వెళ్లక ప్రజలు అనేక రోగాల బారిన పడి ఇబ్బందులు పడుతున్నామని సభలో అర్జీలు సమర్పించారు. ఉపాధి హామీ నిధులలో మెటీరియల్ కాంపోనెంట్ పెంచడం వల్ల కార్మికులకు నష్టం జరిగి ఉపాధి హామీ పథకం నిర్వీర్యమైపోతుదని ఎపి రైతు సంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి అన్నారు. తెనాలి మండలం గుడివాడలో నిర్వహించిన గ్రామసభలో ఈ మేరకు ఎఇ ఉషారాణికి వినతిపత్రం ఇచ్చారు.

మాచవరం మండలం పిల్లుట్ల సభలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

ఎరువుల కొరత లేదు : డిఎఒ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఎరువుల కొరతతో రైతులు ఇక్కట్లు శీర్షికతో శుక్రవారం ప్రజాశక్తిలో ప్రచురితమైన వార్తకు జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు వివరణిచ్చారు. ఆగస్టు 23 నాటికి జిల్లాలో 2 లక్షల 8500 ఎకరాల్లో వివిధ పంటలు సాగు కాగా పంటల సాగుకు సెప్టెంబర్ మాసాంతం వరకు యూరియా 14882, డిఎపి, 14601, కాంప్లెక్స్ 12520, పోటాష్ 741, ఫోస్ఫోట 1013 మెట్రిక్ టన్నులు వెరసి మొత్తంగా 43757 మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లాకు సరఫరా కావాల్సి ఉందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకూ యూరియా 8603, డిఎపి 5400, కాంప్లెక్స్ 5909, పోటాష్ 198 మెట్రిక్ టన్నులు వెరసి 20,110 మెట్రిక్ టన్నుల ఎరువులు సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాలతో పాటు ప్రైవేటు డీలర్ల ద్వారా విక్రయించామని చెప్పారు. శుక్రువారం నాటికి యూరియా 13098 మెట్రిక్ టన్నులు, డిఏపి 2320, కాంప్లెక్స్ 16093, పొటాష్ 582 మెట్రిక్ టన్నులు వెరసి మొత్తంగా 32903 మెట్రిక్ పనులు ఎరువులు జిల్లాలో అందుబాటులో ఉన్నాయన్నారు. శుక్రవారం నాటికి డిఎపి 430 మెట్రిక్ టన్నులు సహకార సంఘాల వద్ద 350.5 మెట్రిక్ టన్నులు, రైతు సేవా కేంద్రాల వద్ద, 305 మెట్ ట్రిక్ టన్నులు మార్క్ఫెడ్ వద్ద, 1234.5 మెట్రిక్ టన్నులు ప్రైవేటు డీలర్ల వద్ద మొత్తం వెరసి 2320 మెట్రిక్ టన్నులు జిల్లాలో అందుబాటులో ఉన్నాయన్నారు. 1300 టన్నులు డిఎపి శుక్రవారం జిల్లాకు రాగా సుమారు 900 టన్నుల డిఏపి సహకార సంఘాల అలాగే రైతు సేవా కేంద్రాలకు కేటాయించినట్లు తెలిపారు. ఆగస్ట్ 25 నాటికి 1400 టన్నుల డిఏపి జిల్లాకు రానుందని తెలిపారు. ఈ ఎరువులు కూడా సహకార సంఘాలు, రైతుసేవ కేంద్రాలకు అధికంగా కేటాయిస్తామని తెలిపారు. అధిక ధరలకు ఎరువుల అమ్మకాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు అందలేదని, ముందు జాగ్రత్తల్లో భాగంగా జిల్లాలో ఉన్న వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. ఎక్కడైనా ప్రైవేటు డీలర్లు అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదు అందితే ఆ డీలర్ల లైసెన్సు రద్దుచేసి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యవసాయ శాఖ సకాలంలో రైతులకు సరిపడా ఎరువులను సహకార సంఘాలు అలాగే రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు.

సుగంధ పంటలపై అవగాహన

ప్రజాశక్తి - పెదకూరపాడు

వ్యవసాయానికి పశువులు అనుబంధంగా ఉన్నపుడే పాడి పంటలు సమృద్ధిగా సాధిస్తాయని రైతులు స్థానిక వనరులతో సుస్థిర ప్రకతి వ్యవసాయం చేయడం అలవర్చుకోవాలని రిటైర్డు డిడిఎ బి.శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం 75తాళ్లూరు రైతు సేవా కేంద్రంలో సుగంధ పంటలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. పెదకూరపాడు వ్యవసాయాధికారి కె.శాంతి మాట్లాడుతూ పంట మార్పిడి, విత్తనశుద్ధి, వానపాముల ఎరువు, ఘన జీవామతం, ద్రవ జీవామృతం ఉపయోగాలను వివరించారు. రిటైర్డు ఏఓ సాయిబాబు మాట్లాడుతూ నేడు రైతులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో పంటలు పండిచాలని, దిగుబడులు సాధించినా పంట నాణ్యత లోపాలు ఉంటున్నాయని, అందుకు భూసార లోపాలు గుర్తించి, భూసాంద్రతను పెంచుకోవాలని సూచించారు. ఆర్ఎఫ్ఎ ఎన్‌జివో నీలకంఠ మాట్లాడుతూ సుగంధ ద్రవ్య పంటలను జీవవైవిధ్యం పద్ధతుల్లో పండించాలని, ఆయా ఉత్పత్తులకు సర్టిఫికేట్ అందించడం, తద్వారా పంట ఉత్పత్తులకు అధికధర లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూతం నరసయ్య, ఆర్గానిక్ రైతు గుత్తికొండ కోటిరెడ్డి, అభ్యుదయ రైతు భవనం జయరామిరెడ్డి పాల్గొన్నారు.

పిడుగుపాటుకు వ్యక్తి మృతి

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని జగ్గాపురం గ్రామంలో గురువారం రాత్రి పిడుగు పడి ఎస్టి కాలనీకి చెందిన తలపుల అంకమ్మరావు(61) మృతి చెందారు. బజార్ నుండి ఇంటికి వెళుతుండగా పిడుగు పడిన శబ్దానికి కుప్పకూలి అక్కడే మృతి చెందాడు .మృతుడికి భార్య జాలమ్మ, ఇద్దరు మగ పిల్లలు, ఒక ఆడపిల్లలున్నారు.

విఆర్ఓ ఆకాల మరణం

ప్రజాశక్తి - నాదెండ్ల

తూబాడు విఆర్వోగా పనిచేస్తున్న విప్పర్ల కోటేశ్వరరావు అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. యడ్లపాడు మండలం సొలస గ్రామానికి చెందిన ఈయన కొంతకాలంగా లివర్ సంబంధిత అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. సమస్య తీవ్రం కావడంతో శుక్రవారం చికిత్స నిమిత్తం మణిపాల్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆయన చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సన్నిహితులు తెలిపారు. నాదెండ్ల రెవిన్యూ శాఖలో ఇలా వరుస మరణాలతో విషాదం అలుముకుంటోంది. తొలుత తూబాడు విఆర్ఎ కుమార్ మృతి చెందగా, గత వారం సంకురాత్రిపాడు విఆర్వో తూబాడువాసి నూతక్కి నాగరాజు మృతి చెందారు. విఆర్ఓ కోటేశ్వరరావుకు నాదెండ్ల రెవెన్యూశాఖ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

భార్య, బాబు ఆచూకీ తెలపండి

ప్రజాశక్తి ప్రత్తిపాడు



భార్య, తన మూడేళ్ల కొడుకు కనిపించడం లేదని ఓ భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల మేరకు.. మండలంలోని నడింపాలెం గ్రామానికి చెందిన దాసరి విజయ్‌కి ఐదేళ్ల కిందట గొట్టిపాడు గ్రామానికి చెందిన దివ్యలు ప్రేమ పెళ్లి చేసుకున్నారు. వారికి ఒక పాప, ఒక బాబు(3) ఉన్నారు. గత మూడు సంవత్సరాలుగా ప్రత్తిపాడు గ్రామంలో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నారు. తన భార్య తన బాబు కనిపించడం లేదని, చెప్పకుండా ఎక్కడి వెళ్లిందో తెలియడం లేదని విజయ్ ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగేంద్ర తెలిపారు.

ఆకతాయిల ఆగడాలు

ప్రజాశక్తి - తాడేపల్లి

పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఆకతాయిల ఆగడాలు ఎక్కువయ్యాయి. ఇంటి బయట ఏర్పాటు చేసుకున్న ఏసీలనూ ఇటీవల పాడు చేశారు. ముగ్గురోడ్డు, లంబాడీపేట తదితర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల టైర్లలో గాలి తీయడం, పెట్రోల్‌ను తస్కరించడం నిత్యం జరుగుతూనే ఉంది. గురువారం రాత్రి పద్మశాలీయ బజార్ సమీపంలో గోలి వెంకటసుబ్బారావు తన ఇంటి ముందు ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేసి వర్షంలో తడవకుండా పైన కవర్ కప్పివుంచాడు. గుర్తుతెలియని వ్యక్తులు కవర్‌ను చించేసి పాడు చేశారు. పోలీసులు నిఘా పటిష్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రతివార్డు అభివృద్ధి చేయాలి

ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో ప్రతివార్డులోనూ అభివృద్ధి చేస్తామని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. పట్టణంలోని 24వ వార్డు ఎంప్లాయిస్ కాలనీలో శుక్రవారం పర్యటించారు. ఆయా వార్డులలో మెరుగైన సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. త్వరలోనే 15వ ఆర్థిక సంఘం నిధులతో వార్డుల్లో రోడ్లు, మురుగు కాల్వలు అభివృద్ధి చేస్తానన్నారు. గత పాలకులు నిధుల దోపిడీ చేశారే తప్ప ప్రజల సమస్యలను తీర్చలేదన్నారు. అందుకే ఘోరంగా ఓటమి పాలయ్యారన్నారు. ప్రజలకు సౌకర్యాంతగా ప్రతి వార్డునూ ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించి అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల అభ్యున్నతికే అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.

ఘనంగా టంగుటూరి జయంతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ, పల్నాడు జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మరియు బిసి వెల్ఫేర్ సంయుక్తంగా నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో స్వాతంత్ర్య సమర యోధుడు ఆంధ్రకేసరి ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుక నిర్వహించారు. జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫీసర్ శివనాగేశ్వరరావు, జిల్లా క్రీడా అభివద్ధి అధికారి జి.సురేష్, బాస్కెట్బాల్ కోచ్ సీహెచ్. శ్రీనివాసరావు, అథ్లెటిక్స్ కోచ్ ఎం.సైదారావు, కలెక్టరేట్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ , బిసి వెల్ఫేర్ స్కూల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

దుకాణాల్లో పిల్లలను పనిలో పెట్టొద్దు

ప్రజాశక్తి - యడ్లపాడు

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అధికారులు మండల కేంద్రమైన యడ్లపాడులో శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. యడ్లపాడులో హోటల్స్, బేకరీలు, మెకానిక్ షెడ్లు, పలు వ్యాపార సంస్థల్లో శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అధికారులు లేబర్ ఆఫీసర్ కోటేశ్వరరావు, ఏటిహెచ్‌యు శివ కోటేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ మనోహర్, న్యూఎడ్యుకేషనల్ అండ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ సొసైటీ తరపు యాసీస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ కోఆర్డినేటర్ డి.శ్యాంపాల్ పాల్గొన్నారు.

మిర్చి నిల్వలు

		బ్యాగులు
మిర్చి దిగుమతి	:	41,847
మిర్చి ఎగుమతి	:	46,598
మిర్చి నిల్వ	:	14,813

మిర్చి ధరలు

	రూపాయలలో
334	7,500 - 17,000
నెం.5	10,000 - 12,500
273	10,000 - 12,500
341	8,700 - 16,500
4884	10,600 - 12,500
సూపర్ 10	12,700 -12,700
నాన్ ఎసి	
తేజ	7,500 - 18,700
బడిగి	9,000 - 16,000
దేవనూరు డీలక్స్	8,500 - 14,500
తాలుకాయలు	4,500 - 12,000
ఎసి	
334	9,200 -13,500
నెం.5	9,500 - 12,500
273	10,000 - 12,500
341	9,000 - 15,000
4884	9,000 - 10,000
సూపర్ 10	11,500 -11,500
తేజ	9,000 - 18,800
బడిగి	8,500 - 13,000
దేవనూరు డీలక్స్	8,500 - 16,000
తాలుకాయలు	5,000 - 11,500

పాస్ పోర్ట్ పోయినది

పల్నాడు జిల్లా నకరికల్లు మండలం కుంకలగుంటకు చెందిన కోళ్ళపూడి. ఆదినారాయణ. తండ్రి కోటయ్యకు సంబంధించిన పాస్ పోర్ట్ పోయినది. విజయవాడ రీజినల్ పాస్ పోర్ట్ కార్యాలయం 05/10/2023న జారీచేసిన **Y9762201** నెంబరు గల పాస్ పోర్ట్ పోయినది. 10/07/2024 తేదీన కుంకలగుంట నుండి బస్సులో నకరికల్లు వస్తుండగా మార్గమధ్యంలో పాస్ పోర్ట్ పోయినది. ఎవరికైనా దొరికిన ఎడల కింది చిరునామాకు అందచేయగలరు.

ఇట్లు
కోళ్ళపూడి ఆదినారాయణ తండ్రి కోటయ్య
కుంకలగుంట, నకరికల్లు మండలం
పల్నాడు జిల్లా

లింక్ డాక్యుమెంట్ పోయినది

పల్నాడు జిల్లా, నరసరావుపేట పట్టణంలోని క్రిస్టియన్ పాలెం నివాసి అయిన డోర్ నెంబర్ 17-4-22, కుందా సత్యవతి w/o రాజేష్ యావన్మందికి తెలియజేయునది ఏమనగా కేసనపల్లి గ్రామ పరిధిలో గల భావన నగర్, ఫ్లాట్ నెంబర్ 12 ఖాళీ స్థలం లింక్ డాక్యుమెంట్‌లు No.9791/2014, 9780/2014 గల 13-8-2024 తేదీన క్రిస్టియన్ పాలెం నుంచి గుంటూరు రోడ్డుకు జిరాక్స్ నిమిత్తం రాగా కనపడకుండా పోయినాయి. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్ కి తెలియజేయగలరు..

Suit summons
IN THE COURT OF THE HON'BLE PRL. CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
O.S.No: 490 / 2020

Between:
Canara Bank,Gorantla Branch,
Rep.by its Branch Manager. ….. Plaintiff
AND
Jaladi Ratna Kumari …… Defendant
To,
Jaladi Ratna Kumari, W/o. Sambasiva Rao, C/o. Sanka Giridhara Venkata Prasad, R/o. Door No. 5-87-94, Beside KFC, 2nd Line, Lakshmipuram, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:09-09-2024న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:09-09-2024

ఆత్మకూరి ప్రేమసాయి,
వాది తరపు అడ్వకేట్,
6/13 బ్రాడీపేట, గుంటూరు.
సెల్:94926 88463

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION) NARASARAOPET
I.A. No. 373/2024 and I.A. 374/2023 in O.S. No. 71/2012

Alla Nagabhushanam (died) and others
.... Petitioners / Plaintiffs
Vs
1) Mamidi Ramulu (died)
2) Mamidi Rukhminamma W/o Ramulu (late)
3) Mamidi Siva @ Sambasiva Rao S/o Ramulu (late)
4) Mamidi Srinu @ Srinivasa Rao S/o Ramulu (late)
5) Avuku Samba w/o Sanjeeva Rao, all are residents of Chakirala Mitta, D.No. 1-6-37/17, Burnpet, Narasaraopet, Palnadu Dist.
6) Burre Venkayamma W/o Koteswara Rao, R/o Dachepalli (V) (M), Guntur Dist.

పై నెంబరు ఐ.ఎ.లో మీకు ఎన్నిసార్లు కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఐ.ఎ. నోటీసులు పంపించినను మీకు ఈ ఐ.ఎ. వ్యవహారం తెలిసి కూడా సదరు ఐ.ఎ. నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కనుక ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు తెలియ జేయటమైనది. సదరు పై కోర్టువారి ఎదుట ది. 12-9-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

నరసరావుపేట,
ది.24-8-2024

జి.రవిగాంధీ,
అడ్వకేట్ ఫర్ ప్లెయింటిఫ్
నరసరావుపేట.

NOTICE
IN THE COURT OF THE I ADDL. DIST. JUDGE:: GUNTUR
I.A NO: 188/ 2023 IN C.M.A.NO: 11/2016

Between:
1)Smt.Shaik Nagur Bi,
2)Shaik Khasim Saheb(Died)
…Petitioners/Appellants
And
Pulugu Srinivasa Rao … Respondent
To,
Pulugu Srinivasa Rao, S/o.Narasaiah, R/o.14thline, A.T.Agraharam, Guntur City & Dist.

పై నెంబరు I.A No.188/2023 లో రెస్పాండెంట్ అయిన మీకు పై కోర్టు వారి నుండి అనేక సార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ నోటీసును ఈపేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 30-08-2024 కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది: 30-08-2024

కళ్యాణం కృష్ణమూర్తి,
పిటీషనర్లు/ అప్పీలెంట్స్ తరపు అడ్వకేట్,
సీతారామ్ నగర్ 5వలైను,
గుంటూరు. సెల్: 94402 60914

IN THE COURT OF THE HON'BLE XIII th ADDL. DISTRICT AND SESSIONS JUDGE, NARASARAOPET
D.O.P. No. 27/2023

Between :
Katarapu Rajitha Ramarao ... Petitioner
And
Yerramsetty Vijay Kumar .... Respondent
To,
Yarramsetty Vijaya kumar S/o Late Srinivasa Rao, Christian, R/o Dr. No. 6-32, Kummaripalem, Piduguralla Town, Palnadu District. Pin code - 522 413, Cell No. 8143971737

పై నెంబరు గల కేసులో పిటీషనరు మీపై కేసు పరిష్కార నిమిత్తం కేసు దాఖలు చేసి ఎన్ని పర్యాయాలు శ్రీ కోర్టువారి ద్వారా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోనందున శ్రీ కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా సమన్లు ఆర్డరు చేసియున్నారు. ది.28-8-2024కి వాయిదా వుండివున్నది. సదరు వాయిదా తేదీన మీరు స్వయంగా గానీ, వకీలు గారి ద్వారా గానీ ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కోవలెను. లేనియెడల పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా : 28-8-2024

ఇట్లు
డి.చిన్నపరెడ్డి,
ఎస్‌కె.మీరావలి,
జి.ప్రశాంత్‌కుమార్,
ఎస్.వై. హనుమాన్‌సాయి
అడ్వకేట్స్ ఫర్ పిటీషనర్

Notice
IN THE COURT OF THE XII ADDL.DIST JUDGE CUM JUDGE FAMILY COURT :: GUNTUR
A.S.No.88/2020

Between:
Velaga Adiseshamma …. Appellant
And
Karempudi Venkata Subbamma Others
….Respondents
To,
R-4: Karempudi Vimala,W/o. Late Appa Rao,
R-5: Karempudi Hema,D/o. Late Appa Rao,
R-6: Karempudi Likhitha,D/o. Late Appa Rao,
All are R/o. Vatticherukuru(Vil&Md),Guntur Dist.

పై నెంబరు అప్పీలు దావాలో 4నుండి6వ రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:03-09-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:03-09-2024

చావా నాగేశ్వరరావు,
అప్పీలెంటు తరపు న్యాయవాది, గుంటూరు,
సెల్:9849204522

ప్రకటన

నా క్లయింట్ శ్రీ ఉయ్యూరు ప్రకాశరెడ్డి, తండ్రి. బాపిరెడ్డి, మంగళగిరి వారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా నా క్లయింటు జూన్ నెల 15వ తేది 1976లో మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు నందు రిజిస్టర్ చేయించుకున్న ఒరిజినల్ దస్తావేజు 2038/1976 మరియు లింకు దస్తావేజులు ది.01.08.2024వ తేదిన పెద్దకాకాని వద్ద జిరాక్స్ కోసము తీసుకుని వెళుతుండగా మార్గ మధ్యలో ఎక్కడో పడిపోయినవి దొరికినవారు సంప్రదించవలెను. 9492373855

B. BALAJI CHAKRAVARTHY, MBA, LL.B
Advocate
D.No. 54-4-1467,2nd Lane, Navabharath Colony,
Guntur- 522001, A.P. Cell : 9848075972

మహారాజశ్రీ
DEPUTY REGISTRAR OF CHITS ONGOLE
A.R.C. NO : 48/2024

CCKR. Chits &Finance (P) LTD.... Ongole
(వాది తరపున Asst Manager,
Y Ramana Reddy) ..... వాది.
వర్సెస్
Sreerama Naga Raju & 6 Others
.... ప్రతివాదులు

దావా సమన్లు

To
Opp1) Sreerama Naga Raju
S/O Ramaiah, Head constable (Mechanic) E.I.D.NO.14362503, Police Transport Organisation 6th Betalim,A.P.S.P, Mangalagiri (V) Gunturu (DT)
Opp2) Jagunta Ramesh Babu
S/O Bujjaiah, Head constable (Mechanic) E.I.D NO 14362408 police Transport Organisation 6th Betalim A.P.S.P. Mangalagiri (V& MD) Guntur (DT)
Opp3) Amuru Sankara
S/O Rama chandraiah, Head constable (Mechanic) E.I.D.NO:14362508 Police Transport Organisation 6th Betalim A P.S.P, Mangalagiri (V& MD) Gunturu (DT)
Opp5) Annepu Gopala Krishna
S/O kailasha Rao, Head constable (Mechanic) E.I.D.NO;14362518, Police Transport Organisation 6th Betalim A.P.S.P, Mangala giri (V& MD) Guntur (DT)

పై నంబరు దావా యందు నీకు CHIT REGISTRAR గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున CHIT REGISTRAR గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు . కావున మీ యొక్క హాజరు నిమిత్తం తేది.20-09-2024 నకు వాయిదా అయిఉన్నది కనుక ఆరోజు ఉదయం 10:30కి మీరు స్వయంగా వచ్చి CHIT REGISTRAR గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకంగా తెలియజేయలేని యెడల మీకు పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది

వాయిదాతేది : 20.09.2024

Order by
DEPUTY REGISTRAR OF CHITS ONGOLE

సున్నం పరిశ్రమల్లోనూ కార్మికుల ప్రాణాలకు రక్షణ కరువు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎసిన్సియ ఫార్మా కంపెనీలో ప్రమాదానికి కారణమైన కంపెనీ యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ మేరకు సున్నం కార్మికులు శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక గుంటూరు రోడ్ లోని రిజిస్టర్ ఆఫీస్ ఏరియాలో ధర్నా చేశారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫార్మా కంపెనీలో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడమే ప్రమాదానికి కారణమన్నారు. మృతిచెందిన కార్మిక కుటుంబానికి రూ.కోటి పరిహారంతోపాటు వారి కుటుంబంలో ఒక్కరికి శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని, గాయపడిన కార్మికుడికి రూ.50 లక్షలు, పాక్షికంగా గాయపడిన వారికి రూ.25 లక్షలు ఇవ్వడం సమంజసమన్నారు. సున్నం రంగంలోనూ భద్రతా ప్రామాణాలు పాటించని కారణంగా కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోవడం లేదా శాశ్వత వైకల్యానికి గురవుతున్నారని, కార్మిక చట్టాలు అమలు కావడం లేదని తెలిపారు. సున్నం బట్టీలు, మిల్లుల్లో కార్మిక శాఖాధికారులు తనిఖీలు చేసి చట్టాలు, భద్రతా చర్యల అమలుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సున్నం మిల్లు కార్మికులు కె.సాంబయ్య, ఆర్.రామారావు, పి.వెంకటేశ్వర్లు, భాస్కరరావు, రాములు, కె.లింగయ్య, పి.కొండలు, టి.వెంకటేశ్వర్లు, అంకారావు, శ్రీను, ఎ.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గ్రామాలకు రూ.1.92 కోట్లు మంజూరు

ప్రజాశక్తి-ఈపూరు

గ్రామ పంచాయతీల్లో అభివద్ధి పనులు చేపట్టేందుకు ఉపాధి హామీ నిధులు రూ.1.92 కోట్లు మంజూరైనట్లు ఎంపీడీవో ఏవీ రంగనాయకులు శుక్రవారం తెలిపారు. గ్రామ పంచాయతీల వారీగా ఎ.ముప్పాళ్లకు రూ.25 లక్షలు, ఈపూరుకు రూ.20 లక్షలు, కొచ్చర్లకు రూ.15 లక్షలు, గోపువారిపాలేనికి రూ.15 లక్షలు, అగ్నిగుండాలకు రూ.12 లక్షలు, ఊడిజర్లకు రూ.11 లక్షలు, వనికుంటకు రూ.10 లక్షలు, బొగ్గరానికి రూ.10 లక్షలు, చిట్టాపురానికి రూ.10 లక్షలు, కొండ్రముట్లకు రూ.10 లక్షలు, ఉప్పరపాలేనికి రూ.8 లక్షలు, గుండెపల్లికి రూ.8 లక్షలు, కొండాయపాలేనికి రూ.8 లక్షలు, భద్రుపాలేనికి రూ.7 లక్షలు, బొమ్మరాజుపల్లికి రూ.3 లక్షలు, అంగలూరుకు రూ.3 లక్షలు, బోడేపూడివారిపాలేనికి రూ.2 లక్షలు మంజూరైనట్లు వివరించారు. ఈ నిధులతో సైడు కాలవలు, కల్వర్టులు, అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణం పనులు చేపడతామని చెప్పారు.

మాపై రాజకీయ వేధింపులు, బెదిరింపులు మానుకోవాలి : అంగన్వాడీలు

ప్రజాశక్తి - బెల్లంకొండ

తమపై పలు గ్రామాల్లో రాజకీయ వేధింపులు ఎక్కువవయ్యాయని, ఉద్యోగాలకు రాజీనామా చేయాలంటూ బెదిరింపులకు అధికార పార్టీ నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని అంగన్వాడీలు ఆవేదనకు గురవుతున్నారు. మీరు పలానా పార్టీకి ఓటు వేశారు.. మా పార్టీకి ఓటు వేయలేదు.. మీరు రాజీనామా చేస్తే వేరేవాళ్లను పెట్టుకుంటాం.. అంటూ నిత్యం ఇబ్బందులు పెడుతున్నారని అంటున్నారు. జీతాలు తక్కువే అయినా ఏన్నో ఏళ్లుగా పని చేస్తున్న తమను ఇలా వేధించడం మానుకోవాలని కోరుతున్నారు. ఈ వేధింపులు తట్టుకోలేక ఇప్పటికే పలువురు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు.

ఎంత పని చేస్తే అన్ని నిధులు

- ఉపాధి హామీ పనులతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి
- సమస్యల పరిష్కారం, వసతుల కల్పనలో ప్రజల భాగస్వామ్యం
- గ్రామ సభల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఉపాధి హామీ పనులు ఎంత ఎక్కువగా చేస్తే అంత ఎక్కువగా గ్రామాలకు నిధులు వస్తాయని, జాబ్ కార్డులు ఉన్నవారంతా 100 రోజులు పని దినాలను పూర్తి చేసుకోవాలని నరసరావుపేట ఎంపీ, లావు శ్రీకృష్ణదేవరాయలు, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో పల్నాడు జిల్లాలోని పలు గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. ఇందులో భాగంగా నియోజవకర్గ కేంద్రమైన పెదకూరపాడులో సర్పంచ్ జి.రాజు అధ్యక్షతన సభ జరిగింది. ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ 1560 ఉపాధి హామీ జాబ్ కార్డులుంటే వీరిలో 45 కుటుంబాలు మాత్రమే వంద రోజులు పూర్తి చేశాయన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, ఉపాధి హామీ పనులు నిర్ధారణతోపాటు రోడ్లు, తాగునీరు, మురుగునీటి పారుదల వంటి సమస్యలపై అందరూ చర్చించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుకోవాలని చెప్పారు. స్వయం సమృద్ధిగా గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామ సభల్లో పాల్గొని తమ తమ అవసరాలు చెప్పి వాటి పరిష్కార మార్గాలు కనుగొనాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఇదిలా ఉండగా పొలాలకు వెళ్లే రహదారులు మరమ్మతులు చేపట్టాలని, పల్నాడు ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ కల్పించాలని స్థానికులు వినతులు ఇచ్చారు.

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్ : మండలంలోని నందిగామలో సభ నిర్వహించగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ నిధులతో నీటి కుంటలు, సిమెంట్ రోడ్లు, డ్రెయినేజీ కాల్వలు, ఇతర మౌలిక వసతులు ఏర్పాటుకు గ్రామసభలో తీర్మానం చేసుకోవాలని సూచించారు. ప్రతి నీటిబొట్టును సద్వినియోగం చేసుకునేందుకు పొలాల్లో నీటి కుంటలు నిర్మించుకోవాలని కోరారు. సర్పంచ్ బి.రమాదేవి, డ్వామా పీడీ జి.జోసఫ్ కుమార్, ఎంపిడిఒ జీవీ సత్యనారాయణ, టిడిపి నాయకులు ఎ.అమరేశ్వ రరావు, ఎ.సాంబయ్య ఎం.శివనాగమల్లేశ్వరరావు, జనసేన నాయకులు బి.వెంకట అప్పారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నాదెండ్ల : గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రెయినేజీలు, లిఫ్ట్ ఇరిగేషన్లు తదితర ఏ పనులూ పెండింగ్ ఉండటానికి వీల్లేదని, ఆ పనులను పూర్తి చేయించే బాధ్యతను ప్రజలే తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మండల కేంద్రమైన నాదెండ్లలో గ్రామ సభ నిర్వహించగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభ్యున్నతి కోసం ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని చెప్పారు. అధికారులు అలసత్వం వీడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. సభలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త టి.రాజారమేష్, మండల ప్రత్యేకాధికారి ఎస్.సంజీవరావు, తహశీల్దార్ ఆలపాటి వెంకట రమణ, ఎంపిపి టి.రాణి, ఎంపీడీవో షేక్ జాకీర్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి మారుతిబాబు, సర్పంచి ఎం.నాగలక్ష్మి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ : నూజెండ్ల మండలం ఐనవోలులో సభకు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హాజరై మాట్లాడారు. గ్రామసభల్లో ప్రజలు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ నిధులతో కాల్వలు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. గ్రామ ప్రజలకు ఏం అవసరాలు ఉన్నాయో వాటన్నింటినీ పూర్తి చేస్తామన్నారు. డిజిటల్ గ్రంథాలయాలు ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : గ్రామాల్లో సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా గ్రామ సభలకు శ్రీకారం చుట్టినట్లు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో పలు గ్రామాల్లో జరుగుతున్న సభల్లో ఆయన పాల్గొన్నారు. ప్రతి వీధికి రోడ్డు, విద్యుత్ లైట్లు, ప్రతి ఇంటికీ తాగునీటి కనెక్షన్, విద్యుత్ కనెక్షన్, మరుగుదొడ్డి, వంట గ్యాస్ వంటివి కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అదే సమయంలో విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యమిస్తోందని, ఉపాధి హామీ ద్వారా పాఠశాల, ఆస్పత్రి భవనాల నిర్మాణాలు చేయనున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధితో పాటు ఆర్థిక పరిపుష్టికి ఉపాధి హామీని ఉపయోగించుకోవాలని సూచించారు. వ్యర్థాల నిర్వహణ ద్వారానూ పంచాయతీలు ఆదాయం సమకూర్చుకోవాలని పిలుపునిచ్చారు. చెరువులు మరమ్మతులు చేసి వ్యవసాయానికి నీటిని నిల్వ చేసుకోవాలన్నారు. ఆర్డీవో సరోజినీ, తహశీల్దార్, ఎంపిడిఒ, జనసేన నాయకులు సయ్యద్ జిలాని, టిడిపి నాయకులు కె.విజయ్ కుమార్, విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ జి.కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఎం.రామారావు, టిడిపి మండల అధ్యక్షులు పి.జగ్గయ్య, నాయకులు నాగిరెడ్డి, జి.సురేష్, మల్లారెడ్డి, జి.నరసింహారావు పాల్గొన్నారు. నరసరావుపేట మండలం లింగంగుంట్ల-1 సభలో తహశీల్దార్ కె.వేణుగోపాలరావు మాట్లాడారు. అధికారులు, ప్రజలు సమన్వయంతో ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శి కె.వి శివప్రసాద్, టిడిపి నాయకులు జి.పెద్దిరెడ్డి, వై.మహానం దరెడ్డి, ఏడుకొండలు, ప్రభుదాసు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల : నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో సభలు నిర్వహించగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరై మాట్లాడారు. కూటమి అధికారంలోకి వచ్చాక 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.990 కోట్ల, జలజీవన్ మిషన్ నిధులు రూ.500 కోట్లు పంచాయతీలకు విడుదల చేసినట్లు తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో పంచాయతీలకు ఇవ్వాల్సిన రూ.13 వేలకోట్లను ఇతర ఖాతాలకు మళ్లించారని విమర్శించారు. రానున్న ఐదేళ్లలో 17,500 కిలోమీటర్ల సిసి రహదారులు నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈఓపీఆర్డి కోటేశ్వరరావు, ఏపీఓ శ్రీనివాసరావు, తాళ్లపల్లి పంచాయతీ కార్యదర్శి వెంకటరామయ్య, విఆర్ఓ నాగేశ్వరరావు, టిడిపి నాయకులు పి.నాగేశ్వరరావు, ఎన్.అమర నాగేశ్వరరావు, కె.సుబ్బారావు, రామారావు, జె.శివ, సంతోష్ కుమార్, టి.దానయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు : మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. ఇనిమెళ్ల సభలో మండల ప్రత్యేకధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సిహెచ్ వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. ఎంపీడీవో ఏవీ రంగనాయకులు మాట్లాడుతూ డ్రెయినేజీల నిర్మాణం, సిమెంట్ రోడ్లు, పారిశుధ్యం, మరుగుదొడ్డి సదుపాయం, వీధిలైట్లు, అంతర్గత రహదారులు, గ్రామాల నుండి మండలానికి లింకు రోడ్లు, పశువుల పెంపకం షెడ్‌లో నిర్మాణానికి ప్రభుత్వం చేయూతనిస్తుందని వివరించారు.

ప్రజాశక్తి - క్రోసూరు : స్థానిక వైఎస్ఆర్ కార్ పార్కింగ్

ప్రదేశంలో సభ నిర్వహించగా పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ మాట్లాడారు. స్థానికులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. రైలు, కౌలురైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలను, పంట రుణాలు, పంట కాల్వల పూడిక తీత తదితర అంశాలను కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి టి.హనుమంతరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి.ఇస్రాయేలు విన్నవించారు. ఊటుకూరు సభలో వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు మాట్లాడారు. ఉపాధి హామీ పనులను ఎక్కువగా గుర్తించి ఎక్కువ మంది కూలీలకు ఉపాధి కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలలో మెరకలు లేకపోవడం వల్ల వర్షాలు పడినప్పుడు నీరు నిల్వ ఉండి పిల్లలు బురదలో నడవాల్సి వస్తోందని చెప్పారు. శ్మశాన స్థలాల్లో పిచ్చికంప తొలగించాలని, పొలాలకు వెళ్లే డొంక రోడ్లను మెటల్ రోడ్లుగా వేయాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ భూమి కొనుగోలు పథకం కింద ప్రభుత్వం ఇచ్చిన పొలాల్లో చౌడు భూములను గుర్తించి వాటిలో సారవంతమైన చెరువు మట్టి తోలుకోవడానికి నిధులు మంజూరు చేయాలన్నారు. మురుగు నీరు నిలవకుండా డ్రెయినేజి సౌకర్యాలు కల్పించాలని, ఎస్సీ కాలనీల్లో ఇంటింటికి కుళాయిలను సిమెంట్ రోడ్లను పగలగొట్టకుండా వేయాలని కోరారు.

ప్రజాశక్తి - అమరావతి : మండల కేంద్రమైన అమరావతితోపాటు మునుగోడులో సభలు నిర్వహించగా ఎంపిపి ఎం.హనుమంతరావు యాదవ్ మాట్లాడారు. సర్పంచ్‌లు పి.రాజేశ్వరి, బి.విష్ణు, ఎంపిడిఒ పి.ఉమాదేవి, కార్యదర్శులు నాగరాజు, సుధాకర్, వైస్ ఎంపిపి ఎం.శ్రీనివాసరావు, ప్రత్యేకాధికారి రామారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బెల్లంకొండ : మండల కేంద్రమైన బెల్లంకొండలో సభకు మండల ప్రత్యేకాధికారి వరలక్ష్మి హాజరయ్యారు. సభల లక్ష్యంపై వివరించారు. ఉపాధి హామీ ద్వారా రూ.4,500 కోట్లతో, 87 రకాల పనులకు ఆమోదం తెలిపారని సర్పంచ్ జ్యోతి సముద్రం ప్రకటించారు. 9 కోట్ల పని దినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పన అందిస్తున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల : మండలంలోని అన్ని గ్రామాల్లో సభలు నిర్వహించగా ముప్పాళ్ల పంచాయతీ కార్యాలయం వద్ద సభలో స్థానిక రైతులు పలు సమస్యలు ప్రస్తావించారు. పోలీస్‌స్టేషన్ వెనుక సర్కారు డొంక మీద సిమెంట్ రోడ్డు నిర్మించి హిందూ శ్మశానం వరకే వేశారని, అక్కడ నుండి పొలాలకు వెళ్లే డొంక మట్టిరోడ్డు కావడం వల్ల వర్షాలు పడితే బురదమయంగా మరింత అధ్వానంగా గుంతలు గుంతలుగా ఉండడం వల్ల పంటలు సాగుచేయ లేకపోతున్నామని, కూలీలు కూడా పొలాల పనులకు రావడం లేదని చెప్పారు. మూడు కిలోమీటర్ల మేర సిమెంట్ రోడ్డు నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. తాగునీటి బావుల్లో పూడిక తీసి క్లోరినేషన్ చేయాలని, ఎస్సీ కాలనీలో అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ బిల్డింగ్ పూర్తి చేయాలని, వీధిలైట్లు సరిగ్గా వెలగడంలేదనీ, కాలనీలో రోడ్డు వెంబడి రెండు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ ఇవ్వాలని టిడిపి నాయకులు కందుల మనోజ్ వినతిపత్రం ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శులు ఆర్.నాగేశ్వరరావు, హరికృష్ణ, విఆర్వో అశోక్, ఇంజినీరింగ్, వెల్ఫేర్, అగ్రి, డిజిటల్ అసిస్టెంట్లు సురేష్, యోగేశ్వరరావు, పావని, విజయ, టిడిపి నాయకులు ఎం.సుభాని, లీలాఫర్ ఖాన్, మాజీ సర్పంచి ముసలయ్య, జి.సంసోను పాల్గొన్నారు.

మంచికలపూడిలో వ్యకాస ఆధ్వర్యంలో వినతి పత్రం ఇస్తున్న నాయకులు

కూలి బకాయిలు విడుదల చేయాలి : వ్యకాస

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఉపాధికార్మికులను ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు కోరారు. గ్రమసభల్లో భాగంగా మంచికలపూడిలో నిర్వహిస్తున్న గ్రామసభలో అధికారులకు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. అనంతరం అప్పారావు మాట్లాడుతు ఉపాధి పనులను జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సంవత్సరానికి వంద రోజులు వచ్చే విధంగా పనులు గుర్తించాలని డిమాండ్ చేశారు . ఉపాధి కూలీల గురించి అనేక వాగ్దానాలను ప్రభుత్వం ఫ్లెక్సీ ద్వారా తెలియజేసిందని వాటిని చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. ఉపాధి పని చేస్తున్న కూలీలకు ఇవ్వాల్సిన పలుగు, పార, మంచినీళ్లకు డబ్బులు ఎందుకు చెల్లించడంలేదని అధికారులను ప్రశ్నించారు .ఈ ప్రభుత్వమైనా ఇవ్వాలని కోరారు. రోజుకి రూ.300 కనీస వేతనం నిర్ణయించినప్పటికీ ఎక్కడ అమలు జరగడం లేదని, కచ్చితంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం, వ్యకాస నాయకులు వై.స్టాలిన్, పాములు, యేసు పాదం పాల్గొన్నారు.



తెనాలి మండలం గుడివాడలో వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి - తెనాలిరూరల్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో పంచాయతీలలో మెటీరియల్ కాంపోనెంట్ పనులు పెచటంతో పథకం నిర్వీర్యమైపోతుదని ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి అన్నారు. రూరల్ గ్రామం గుడివాడలో నిర్వహించిన గ్రామసభలో ఈ మేరకు ఎఇ ఉషారాణి కి వినతిపత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ వామపక్ష పోరాటాలు ద్వారా సాధించుకున్న పథకానికి ఇప్పటికే నిధులు కేటాయింపులో కోతలు పడుతున్న విషయాన్ని ప్రస్తావించారు. పంచాయతీలలో ఉపాధి హామీ నిధులు 60శాతం కూలీలకు, 40శాతం మెటీరియల్ కాంపోనెంట్ పనులకు ఉపయోగించాలన్నారు. పంట కాలువలు పూడికతీత, స్మశానాలకు, నివేశన స్థలాలకు మెరకలు వంటి పనులకు ఉపాధి నిధులను ఉపయోగించవచ్చున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వై రాకేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జె.కోటేశ్వరరావు, బి.సుధాకర్ పాల్గొన్నారు.

పెదనందిపాడులో

ప్రజాశక్తి - పెదనందిపాడు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పని అడిగిన ప్రతి ఒక్కరికి వందరోజుల పని దినాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకటశివరావు, నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పెదనందిపాడు, వరగాని గ్రామాలలో జరిగిన గ్రామ సభలలో పాల్గొన్న వారు మాట్లాడుతూ, ఉపాధి పని అడిగిన ప్రతి ఒక్కరికి వందరోజుల పని కల్పించాలని కోరారు. ఈ పథకంలో రెండుపూటలా పని విధానాన్ని రద్దు చేయాలని, ఉపాధి పని ప్రదేశంలో కూలీలకు కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు వ్యవసాయ పనులు ప్రారంభం కానందున వ్యవసాయ కార్మికులు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ గ్రామ సభలలో ఈ సమస్యలను పరిష్కరించే విధంగా తీర్మానం చేసి అమలు జరపాలని కోరారు. ఇంచార్జ్ ఎంపీడీవో, జిల్లా ప్రత్యేక అధికారికి, సెక్రటరీ బి నాగయ్యకు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు పోపూరి సుధీర్, కట్టా సురేష్ పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తాం : ఆలపాటి

ప్రజాశక్తి తెనాలి

కూటమి ప్రభుత్వంలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. రూరల్ గ్రామం కొలకలూరు లో గ్రామ సర్పంచ్ డాక్టర్ చొప్పర ప్రీతి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆలపాటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత గ్రామంలో డ్రెయినేజీ, అంతర్గత రోడ్లు, ఉపాధి హామీ పథకం పనులపై గ్రామస్తులు పలువురు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో డ్రెయినేజీ , రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత నిస్తుందన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి పవన్ కల్యాణ్ పంచాయ తీలకు నిధులు కేటాయించారన్నారు. గత ప్రభుత్వం గ్రామ పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వి జయంతి బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొలకలూరు గ్రామ సభలో మాట్లాడుతున్న మాజీమంత్రి ఆలపాటి

ప్రజాశక్తి - చేబ్రోలు

మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలో శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో ఈ గ్రామసభలు నిర్వహించడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి బాబురావు తెలిపారు. ఊరి బాగు కోసం ప్రతి ఒక్కరూ పాల్గొనండి అనే సమాచారంతో అన్ని సభలలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారని చెప్పారు. చేబ్రోలు గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ మండలంలోని వందలాది కుటుంబాలకు ఉపాధి కల్పన ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా జరుగుతుందని, పథకం ద్వారా 18 సంవత్సరాల వయసు నిండిన వయోజన కుటుంబానికి సంవత్సరం లో 100 రోజులు కూలీలకు ఉపాధి కల్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ ప్రత్యేక సభల ద్వారా మునుపెన్నడు లేని విధంగా కూలీల వేతన హక్కులు, పనుల వివరాలు, పని స్వభావం , పని సమయములో కూలీలు పొందే సౌకర్యాల హక్కులు, గ్రామంలో కొత్త పనులు ప్రణాళికలు, గురించి ఈ ప్రజలకు అవగాహన కల్పించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు సభలు నిర్వహించడం జరిగిందని అన్నారు. 49 రకాల పనుల ద్వారా ఉపాధి హామీ పథకంలో గ్రామీణ మౌలిక సదుపాయాలు, నీటి సంరక్షణ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా 38 రకాల వ్యవసాయ అనుబంధ పనులు ఈ పథకం ద్వారా రైతులు పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఈవో పి ఆర్ అండ్ ఆర్.డి. జి శ్రీనివాసరావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి వందనం, మండల ప్రత్యేక అధికారిని ఎ లక్ష్మి కుమారి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడి బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

చేబ్రోలు గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్ర

ప్రజాశక్తి - దుగ్గిరాల

జగన్ ప్రభుత్వం రూ.40 వేల కోట్ల ఉపాధి నిధులు మింగి వేయటం లేదా దారి మళ్లించడమో చేశారని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ విమర్శించారు. మండలంలోని రేవేంద్రపాడు గ్రామంలో శుక్రవారం సర్పంచ్ పలుకూరి మేరమ్మ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఆమె మాట్లాడారు. ప్రస్తుత మంగళగిరి ఎమ్మెల్యే మంత్రి నారా లోకేష్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని, మూడు సంవత్సరాల్లో అభివృద్ధి చేసి చూపిస్తారన్నారు. 2014- 19 లో ఆయన పంచాయతీ రాజ్ మంత్రిగా ఉన్నప్పుడు గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేశారని కేంద్రం నుండి రాష్ట్రానికి అనేక అవార్డులు వచ్చాయని గుర్తు చేశారు. గ్రామానికి సర్పంచే అధారిటీ అని సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి జరగాలన్నారు. కార్యక్రమంలో డిపిఓ కుసుమ శ్రీదేవి తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత నాయకులు వాసిరెడ్డి శ్రీనివాసరావు పలుకూరి శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు. దుగ్గిరాల్లో జరిగిన గ్రామసభ కార్యక్రమంలో సర్పంచ్ బాణావత్ ఖుషి బాయ్, బాణావతి వెంకటేశ్వర నాయక్ టిడిపి నాయకులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు.

దేవేంద్రపాడు గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్సీ అనురాధ

సెప్టెంబర్ 11 నుండి ఆన్‌లైన్‌లో ఇసుక బుకింగ్

సీడ్‌యాక్సెస్ రోడ్డులో వాహనాలు నిలుపకుండా చూడండి : అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

ప్రజాశక్తి - తుళ్లూరు

ఇసుక రవాణా నిమిత్తం వస్తున్న వాహనాలను సీడ్ యాక్సిస్ రోడ్డులో అనవసరంగా నిలపకుండా నియంత్రణ చేపట్టాలని పోలీస్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఎ భార్గవ్ తేజ, ఇంచార్జ్ గుంటూరు ఆర్ డిఓ గంగరాజుతో కలసి రాజధాని అమరావతి లోని సీడ్ యాక్సిస్ రోడ్ ను పరిశీలించారు. గురువారం మండలంలోని లింగాయపాలెం ఇసుక స్టాక్ యార్డ్‌ను పరిశీలించిన కలెక్టర్, ఇతర అధికారులు రెండవరోజు శుక్రవారం తాళ్లాయపాలెం ఇసుక స్టాక్ యార్డ్‌ను పరిశీలించి తగు సూచనలు చేశారు. రోడ్డు పై అనవసరంగా వాహనాలు నిలపకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇసుక రవాణా కొరకు స్టాక్ యార్డ్‌కు వచ్చిన వాహనదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం నుండి తుళ్లూరు, తాడేపల్లి, తహాశీల్దార్ కార్యాలయాలతో పాటు గుంటూరు ఆర్డిఓ కార్యాలయంలో ఇసుక బుకింగ్ చేసుకునేందుకు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఇసుక బుకింగ్ చేసుకున్న వాహనాలకు కేటాయించిన స్లాట్ టైమింగ్ ప్రకారం స్టాక్ యార్డ్‌ల వద్దకు అనుమతించడం జరుగుతుందని తెలిపారు. ఇసుకను బుక్ చేసుకొనే సందర్భంలో అవసరమైన ధ్రువ పత్రాలు ఆధార్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన లైసెన్స్ అందించాల్సి వుంటుందని వారికి తెలిపారు. సెప్టెంబర్ 11వ తేదీ నుండి ఆన్లైన్‌లో బుక్ చేసుకొని ఆమేరకు స్లాట్ టైమింగ్ ప్రకారం స్టాక్ యార్డ్ కు వాహనాన్ని తీసుకువెళ్లి ఇసుకను ట్రాన్స్పోర్ట్ చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ హరిహర నాద్, మైన్స్ డిడి చంద్రశేఖర్, తుళ్ళూరు తహాశీల్దార్ సుజాత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర కెవిఎస్ సాయి ప్రసాద్

మంగళగిరిలో వంద పడకల ఆసుపత్రికి అనుమతి

హర్షం వ్యక్తం చేసిన సమగ్ర ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ

ప్రజాశక్తి - మంగళగిరి

వంద పడకల సమగ్ర ప్రభుత్వ ఆస్పత్రి సాధన కమిటీ సమావేశం శుక్రవారం సాయంత్రం దేవస్థానం రోడ్డు లో గల ట్రై డెంటల్ హాస్పిటల్‌లో కమిటీ కన్వీనర్ ఎం వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు డాక్టర్ కె వి ఎస్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా గెలిచిన వెంటనే మంత్రి నారా లోకేష్ మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నందుకు లోకేష్‌కు కమిటీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. తాజాగా ప్రభుత్వం రూ. 47 కోట్ల 50 లక్షల నిధులను కేటాయించడం సంతోషించదగ్గ విషయం అని అన్నారు. ఆసుపత్రి నిర్మాణానికి యాక్షన్ ప్లాన్ తయారు చేసేందుకు సభ్యుల నుండి సలహాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సలహాలను నారా లోకేష్ కు లిఖిత పూర్వకంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. రాజధాని అమరావతిలో కీలకంగా ఉన్న మంగళగిరి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి ప్రాధాన్యతను వివరించారు. సమావేశంలో కమిటీ సభ్యులు చిన్ని తిరుపతయ్య, వీషం వెంకటేశ్వరరావు, వల్లభనేని వాణి, డాక్టర్ గిరిజ, తులిమిల్లి రామకృష్ణ, నన్నపనేని నాగేశ్వరరావు,ఎస్ ఎల్ ఎం చందు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌లో ఉపాధి కల్పించాలి

ప్రజాశక్తి-తాడేపల్లి : రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లలో తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి నారా లోకేష్‌కు శుక్రవారం పలువురు అర్జీలను అందజేశారు. అనారోగ్యంతో బాధ పడతున్న తమ భర్తకు

పింఛను మంజూరు చేయాలని యర్రబాలెంకు చెందిన ఎస్‌కె ఖాశీంబి లోకేష్‌ను కోరారు. వికలాంగుడునైన తనను ఆదుకోవాలని ఉండవల్లికి చెందిన ఎ.రామారావు కోరారు. నిషేధిత భూముల జాబితాలో ఉన్న తమ భూములకు ఎన్‌ఒసి జారీ చేయాలని శ్రీకాకుళం జిల్లాకు చెందిన టి.లక్ష్మి విన్నవించింది. పలువురి నుంచి అర్జీలు స్వీకరించిన నారా లోకేష్ పరిష్కరిస్తానని బాధితులకు హామీనిచ్చారు.

ఇసుక వినియోగదారులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు :జిల్లాలో వినియోగదారులకు ఇబ్బంది లేకుండా బుకింగ్, రవాణా సక్రమంగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ రెవెన్యూ (ఎక్సైజ్), కామర్స్ (మైన్స్) శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనాకు తెలిపారు.శుక్రవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుంచి ముఖేష్ కుమార్ మీనా జిల్లాలో ఉచిత ఇసుక విధానం అమలు, బుకింగ్‌పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుండి సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక బుకింగ్‌కు సంబంధించి తుళ్ళూరు మండలం స్టాక్ యార్డు సమీపంలోని తుళ్ళూరు తహాశీల్దారు కార్యాలయంలో, విజయవాడ వైపు వారికి అందుబాటులో ఉండేలా తాడేపల్లి తహాశీల్దారు కార్యాలయంలో, గుంటూరు ఆర్డీవో కార్యాలయంలో ఇసుక బుకింగ్‌కు ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. ఇసుక బుకింగ్ చేసుకున్న వాహనాలకు కేటాయించిన స్లాట్ టైమింగ్ ప్రకారం స్టాక్ యార్డుల వద్దకు అనుమతించటం జరుగు తుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు 640 మంది ఇసుక కోసం స్లాట్‌లు బుకింగ్ చేసుకున్నారని, శనివారం సాయంత్రం నాటికి దాదాపు 450 మందికి ఇసుక అందించేలా స్లాట్ టైమింగ్‌లు కేటాయించటం జరిగిందని కలెక్టర్ వివరిం చారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ పాల్గొన్నారు.

చిరువ్యాపారుల పొట్టకొడుతున్న మున్సిపల్ అధికారులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలో బట్టి రోడ్ల పక్కనే అంగళ్లు పెట్టుకొని ఉంటున్న అనేక చిరువ్యాపారులను ఆక్రమణల పేరిట మున్సిపాలిటీ అధికారులు తొలగిస్తున్నారు. ఆక్రమణలు తొలగింపు, రోడ్ల వెడల్పు పేరుతో ఈ తొలగింపులకు పూనుకోవడం తమను రోడ్డున పడేస్తున్నారని చిరువ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ప్రత్యామ్నాయం చూపకుండా తొలగించడం సబబు కాదని వాపోతున్నారు. కొంత సమయం ఇచ్చి చోటు కల్పించి ఆపై తొలగించివుంటే తామకు అభ్యంతరం లేకపోయేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నఫలంగా తొలగింపులకు పాల్పడడం వల్ల వందల కుటుంబాలు ఆర్థికంగా చిన్నా భిన్నమవుతున్నాయి. ప్రమాదాలు జరిగి నిత్యం ప్రాణాలు పోయో ప్రాంతాలైన ఏఎంజి నుండి ఓగేరు వాగు బ్రిడ్జి వరకు, స్థానిక ఎన్ఆర్.టి సెంటర్ నుంచి నరసరావుపేట పోవు ప్రధాన రహదారి వరకు రోడ్లు ఆక్రమించుకున్న వారిని వదిలేసి రోడ్లపైన

రోడ్డు పక్కన టీకొట్టుపెట్టుకొని ఉన్న వృద్ధురాలు

విస్తరణ పేరుతో జేసీబీతో తొలస్తున్న దృశ్యం

పొట్టపోసుకునేవారిని తొలగించడం శోచనీయమని నాయకులు పేర్కొంటున్నారు. ఆక్రమణలు క్రమబద్ధం చేసి బోర్డర్ గిసి దాటినా వారిపై కఠిన చర్యలు తీసుకునే ప్రయత్నం చేస్తే ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేది. కార్లు, ఆటో, మినీ లారీ వాహనదారులకు ప్రత్యేక బస్టాండు సౌకర్యం కల్పిస్తే ట్రాఫిక్‌ను నియంత్రణ సాధ్యం కావచ్చు. ఫిష్ మార్కెట్, మటన్ మార్కెట్ట్, కూరగాయల మార్కెట్, ఫ్రూట్స్‌మార్కెట్‌కు మినీ లారీలు పెట్టుకునే స్థలాలు ముందు బోర్డరు చూపి దాటినా వారికి కఠిన శిక్షలు విధిస్తే సరిపోతుందని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రధానంగా వన్‌వే ట్రాఫిక్‌ను అమలు చెయ్యటం ద్వారా పూర్తి స్థాయిలో ట్రాఫిక్ నియంత్రణ సాధ్యమవుతుంది. రోడ్లపక్క మెకానిక్, టీకొట్టు, ఇతర వ్యాపారాలు చేసుకునే వారిని ఆక్రమణల పేరుతో తొలగిస్తే వారి కుటుంబాలు రోడ్డున పడుతాయని తమ గోడు వినిపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాల్టీ అధికారులు రోడ్ల పక్కన చిరువ్యాపారాలు చేసుకునే వారికి బోర్డర్ గీసి వారి జీవనోపాధికి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - యడ్లపాడు

యడ్లపాడు గ్రామ అభివృద్ధి కమిటీ, విజన్ ఫౌండేషన్ లింగారావుపాలెం ఆధ్వర్యంలో బీపీ, షుగర్ బాధితులకు ప్రతినెలా నిర్వహిస్తున్న వైద్యశిబిరాన్ని ఆదివారమూ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. మండల కేంద్రమైన యడ్లపాడులోని పిఆర్ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే శిబిరానికి క్యాంప్ పర్యవేక్షకులుగా సీనియర్ డాక్టర్ లింగమల్ల మోహన్‌భాస్కర్ హాజరై పరీక్షలు చేస్తారన్నారు పరీక్షల అనంతరం రెండు నెలలకు సరిపడా మందులు పంపిణీ చేస్తారన్నారు.

కూటమి ప్రభుత్వంలో ఆలయాలకు ఊపిరి

షిర్డీ సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆలయాలు ఊపిరి పోసుకున్నాయని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం ఆయన ఎన్టీఆర్ కాలనీలోని సాయిబాబా మందిరంలో ఆరో వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి సహస్రాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో ఆధ్యాత్మికతకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడం, భక్తుల మనోభావాలను గౌరవించడం, సౌకర్యాలు పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు.

సమాజ సేవకే ఎంఎల్‌టి ఫౌండేషన్

ప్రజాశక్తి - పెదకూరపాడు

మానవసేవే మాధవసేవ అనే నినాదంతో పేద కుటుంబాలకు సహాయం చేయడానికి ఎంఎల్‌టి ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసినట్లు ఫౌండర్, ఛైర్మన్ మల్లవరపు ఆరోగ్యరాజు పేర్కొన్నారు. శుక్రవారం పెదకూరపాడు మండలంలోని తాళ్లూరు గ్రామంలో ఎంఎల్‌టి ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పేదలకు విద్య, వైద్యం ఫౌండేషన్ ద్వారా అందిస్తామన్నారు. సమాజ సేవ కోసం ఫౌండేషన్ ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 25న పేదలకు బట్టలు పంపిణీ చేస్తామని తెలిపారు. జనరల్ సెక్రెటరీ చిన్నయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి రాళ్లపల్లి జ్ఞాన సుందరి పాల్గొన్నారు.

నూతన ఛైర్మన్‌ని కలిసిన జనసేన నాయకులు

విజయపురిసౌత్: మాచర్ల పట్టణ నూతన మునిసిపల్ ఛైర్మన్ గా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన పోలూరి నరసింహారావుని మాచర్ల పట్టణ జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులకు ఛైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వాస్పత్రి తనిఖీ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రజారోగ్యం విషయంలో వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట ప్రభుత్వాస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి, సీజనల్ వ్యాధులపై సిబ్బంది తీసుకుంటున్న జాగ్రత్తలను పరిశీలించారు. జ్వరపీడితులకు అందించే వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్యపరీక్షల విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గత మూడు నెలలుగా డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉన్నామని, వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పని చేస్తున్నట్లు వైద్యులు ఆయనకు వివరించారు. వర్షాల కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ ఆర్ఎం,ఆస్పత్రి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.

మహిళల భద్రతకు కఠినచట్టాలు తేవాలని మానవహారం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్త్రీని పూజించే దేశంలోనే స్త్రీలపై ఘోరమైన అత్యాచారాలు, హత్యలు చేయ్యటం ఆందోళనకరమని, మహిళల భద్రతకు ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకురావాలని ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ.చిష్టి అన్నారు. స్థానిక కళామందిర్ సెంటర్, మసీదు ఎదురుగా అవాజ్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మానవహారం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ పల్నాడు జిల్లా కార్యదర్శి షేక్ ఫైరోజ్, హుదా సొసైటీ అధ్యక్షుడు అబ్బాస్ఫాన్,సిఐటియు మండల కమిటీ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు,ప్రజనాట్య మండలి సీనియర్ నాయకులు కాళిదాసు, సీమాంధ్ర శ్రేయస్సు సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ అల్లాబక్షు పట్టణ రిక్షా సంఘం నాయకులు కే నాగేశ్వరరావు, ముస్లిం మతపెద్దలు, నాయకులు పాల్గొన్నారు

ఉపాధ్యాయునికి జాతీయ ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపిక కావడం గర్వంగా ఉందని పట్టణానికి చెందిన ప్రైవేటు ఉపాధ్యాయులు షేక్ జాఫర్‌కు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక ప్రకటనలో శుక్రవారం పేర్కొన్నారు. ఈనెల 25న గుంటూరులోని ఏసీ కళాశాల ఆడిటోరియంలో జాతీయ ప్రతిభా పురస్కారాన్ని అందుకోబోతున్నట్లు తెలిపారు. గత దశాబ్ధంపైబడి ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపట్టానన్నారు. కరోనా సమయంలో ఉపాధ్యాయులు ఉపాధి లేకున్నా వారి కోసం పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా సహాయకార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇందుకుగాను ఈ పురస్కారానికి ఎంపిక చేశారన్నారు.

ప్రమాదాల నుండి పాఠాలు నేర్వండి..

ప్రజాశక్తి - చిలకలూరిపేట

అచ్యుతాపురం సెజ్‌లో ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటన మొదటిది కాదు, అలాగనీ చివరిదీ కాదు. గతంలో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ప్రమాదం ముంచుకొచ్చినప్పుడల్లా వాటి గురించి చర్చించుకుని వదిలేస్తే ప్రయోజనం ఉండదని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మాదాసు భానుప్రసాద్ ఎద్దేవ చేశారు. శుక్రవారం స్థానిక ఎన్ఆర్‌టి సెంటర్లో గల తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రమాదాల నుండి పాఠాలు నేర్వాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా ఎందుకు జరుగుతున్నాయో పూర్తిస్థాయిలో నిపుణుల కమిటీ వేసి కారణాలను, వాటి పరిష్కారాలను కనుగొనాలన్నారు. ఇది కేవలం అచ్యుతాపురం సెజ్‌కు సంబంధించిన అంశంగా మాత్రమే చూడరాదని, నివారించదగిన చర్యలు తీసుకోవాలన్నారు. చిలకలూరిపేట పట్టణంలో పెరిగిన జనాభాకు తగిన విధంగా రోడ్లు విస్తరణ లేక వాహనచోదకులు, ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారని వాపోయారు. కొంతమంది ప్రచారాల ఆర్భాటాలతో రోడ్లలో డివైడర్ల వద్ద ఫ్లెక్సీలు పెట్టి ప్రమాదాలకు కారణమవుతున్నారని పేర్కొన్నారు. నాలుగు కూడళ్ళలో రోడ్లు దాటాలంటే నరకయాతన పడుతున్నారని అన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుని, కారణమైన వారికి కౌన్సిలింగ్ చేసి ప్రమాదాలకు చోటు లేకుండా చూడాలన్నారు.

అంతరిక్ష కేంద్రంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఇంజనీరింగ్ విద్యార్థులు అంతరిక్ష కేంద్రం పట్ల అవగాహన పెంపొంచుకోవాలని తిరుమల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ అన్నారు. నరసరావుపేట మండలంలోని జొన్నలగడ్డ గ్రామ పరిధి, తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో చంద్రయాన్-3 విజయోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ వైవి.నారాయణ మాట్లాడుతూ చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతమైన ఆగస్ట్ 23ను జాతీయ అంతరిక్ష దినోత్సవంగా ప్రకటించారన్నారు. ఈ నేపథ్యంలోనే ఇవాళ తొలి జాతీయ అంతరిక్ష దినోత్సవంగా భారత ప్రజలు జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. ఇస్రో సాధించిన విజయం చరిత్ర పుటల్లో నిలిచిపోతుందని హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో భారతదేశ కీర్తి ప్రతిష్టలు పెంచిందన్నారు. భారతదేశం ఇతర దేశాలకంటే సైన్స్, టెక్నాలజీలో అగ్రగామిగా మారిందన్నారు. సాంకేతికంగా అభివృద్ధి చెందిన అమెరికా, రష్యా, చైనా, జపాన్ వంటి దేశాలు సరసన భారతదేశాన్ని నిలిపిన ఇస్రో శాస్త్రవేత్తల కృషి ప్రతి విద్యార్థీ గ్రహించాలన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు దేశ అంతరిక్ష పరిశోధనలో భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అనాకాపల్లి సెజ్ కార్మికులకు భద్రత కల్పించాలి

ప్రజాశక్తి - మాచర్ల

అనకాపల్లి సెజ్ ప్రమాద ఘటనపై న్యాయ విచారణ చేయాలని సిఐటియు నాయకులు బండ్ల మహేష్ డిమాండ్ చేశారు. స్థానిక యూనియన్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మరణించిన వారి కుటుంబాలకు, గాయపడిన వారికి ఆర్థిక సాయం అందజేయాలన్నారు. ఇటీవల రాష్ట్రంలో తరుచుగా పరిశ్రమలలో జరుగుతున్న పారిశ్రామిక ప్రమాదాలను నివారించేందుకు సేఫ్టీ ఆడిట్‌ను చేపట్టాలని డిమాండ్ చేశారు. సేఫ్టీ ఆడిట్ నివేదిక ఆధారంగా కార్మికుల భద్రత కల్పించాలన్నారు. ఆయా కంపెనీలపై చర్యలు తీసుకోవాలన్నారు.

దోమలు బెడద.. జ్వరాల విజృంభణ

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

పట్టణం, పరిసర గ్రామప్రజలు అధిక సంఖ్యలో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ సూచనలు తదితర విషజ్వరాల బారిన పడి ఆస్పత్రుల్లో బారులుతీరారు. దోమలు విఫరీతంగా పెరిగిపోవడం, పారిశుధ్యం లోపించడం వంటి కారణాలతో ప్రజలు జ్వరాలకు గురవుతున్నారు. దీనికి తోటు వాతావరణంలో మార్పులు, తాగునీటి కలుషితం వంటివి కారణమవుతున్నాయి. ప్రభుత్వ వైద్యశాలకు ప్రతిరోజూ పదుల సంఖ్యలో రోగులు చికిత్స కోసం బారులు తీరుతున్నారు. ఏ ప్రవేట్ వైద్యశాల చూసినా జ్వర పీడితులతో నిండిపోతున్నాయి. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ సూచనలంటూ అనారోగ్యబారిన పడుతున్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి జ్వరాలు బారిన పడుతున్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక వైద్యసదుపాయం, పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రజలు సుభీక్షంగా ఉండాలని పూజలు

ప్రజాశక్తి - కారంపూడి

పల్నాడు ప్రజలు సుభీక్షంగా ఉండేలా వీర్ల అంకాళమ్మ తల్లి ఆశీర్వాదించాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అమ్మవారిని వేడుకున్నారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకొని కారంపూడిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కుంకుమ బండ్లు, బోనాలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీనికి ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి విచ్చేసి పూజలు చేశారు. పల్నాటి ప్రజలు సుబిక్షంగా ఉండాలని అయన అమ్మవారిని వేడుకున్నారు. శ్రావణమాసం రాగానే ప్రజలు కారంపూడి వీర్ల అంకాళమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించి కుంకుమ బండ్లు ఏర్పాటు చేయడం ప్రతి యేటా ఆనవాయితి. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పట్టణ టీడీపీ అధ్యక్షులు కటికల బాలకష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు పంగుళూరి. అంజయ్య, చప్పిడి.

నులకపేటలో వాకింగ్ ట్రాక్ నిర్మాణం?

పేదల గుండెల్లో రైళ్లు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయాల పక్కనే గల చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మించాలని ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. మంత్రి నారా లోకేష్ నుంచి అధికారులకు ఆదేశాలు అందినట్లు విశ్వసనీయ సమాచారం. ఆ మేరకు అధికారులు గుట్టుచప్పుడు కాకుండా గత నాలుగు రోజుల నుంచి నులకపేట చెరువు చుట్టూ ఉన్న పేదల నివాసాలతో పాటు వ్యాపార సంస్థలను లెక్కిస్తున్నారు. ఎంత మంది పేదలు ఇక్కడ నివశిస్తున్నారు, వ్యాపార సంస్థలు ఎన్ని ఉన్నాయి అనే దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు. నియోజకవర్గంతో పాటు విజయవాడ నగరంలో ఇళ్లస్థలాలు ఉండి చెరువు చుట్టూ ఉన్న నివాసాల్లో కూడా ఇళ్లు ఉన్నట్లైతే వాటిని ఒక కేటగిరీగా విభజిస్తున్నారు. చెరువును ఆనుకుని గతంలో వందల మంది పేదలు ఇళ్లు నిర్మించుకుని ఉంటున్నారు. వాటన్నంటినీ ఇప్పుడు అధికారులు గుర్తిస్తున్నారు. మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ ఆధ్వర్యంలో వాకింగ్ ట్రాక్‌తో పాటు పార్కు, వ్యాయామశాలకు కూడా నిధులు కేటాయించినట్లు సమాచారం. వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తే నాలుగు వైపులా వాకర్స్ బయటకు వెళ్లే విధంగా దారుల కోసం సర్వే చేసినట్లు తెలిసింది. చెరువులో మురుగు నీరు కలవకుండా చెరువును అభివృద్ధి చేసే విధంగా అధికారులు ముందుకు సాగుతున్నారు. అయితే అధికారులు ఇప్పటి వరకు అధికారికంగా బయటకు వెల్లడించలేదు. నులకపేట వాసులకు తాగునీటి వాటర్ స్టోరేజీతో పాటు వాకింగ్ ట్రాక్ నిర్మాణం పట్ల కొంత మంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిరువ్యాపారులతో పాటు నివాసితులు మాత్రం ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ నుంచి తొలగించిన వారికి మరోచోట ప్రత్యామ్నాయ స్థలాలు ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. దీనిపై తాడేపల్లి తహశీల్దార్‌ను సంప్రదించగా తమకు విషయం తెలియదని, ఎంటిఎంసి అధికారులు సర్వే చేసినట్లు తెలిసిందని చెప్పారు. ఎంటిఎంసి కమిషనర్‌కు ఫోన్ సంప్రదించడానికి ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

పరిపాలనదక్షుడు ప్రకాశం పంతులు

ఘన నివాళులర్పించిన కలెక్టర్, అధికారులు, వర్సిటీ విసి, వైసిపి నేతలు

టంగుటూరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్, జెసి తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవతేజ టంగుటూరి ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ పెద్ది రోజా, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రఘు, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం వెంకట్రావు, డిడి ఎం.సుధాకరరావు , సాంఘీక సంక్షేమ శాఖ డిడి మదుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విలక్షణ రాజకీయంతో.. విప్లవాత్మకమైన సంస్కరణలతో.. మొట్టమొదటి ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంకై చిత్తశుద్ధితో కృషి చేసిన టంగుటూరి ప్రకాశం పంతులు గొప్ప పరిపాలన దక్షుడని శాసనమండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి కీర్తించారు. ప్రకాశం పంతులు జయంతి వేడుకలు గుంటూరు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శుక్రవారం శంకర్‌విలాస్ సెంటర్‌లోని ప్రకాశం చౌక్ వద్ద ఆంధ్రకేసరి అభిమాన సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున తదితరులతో కలిసి ప్రకాశం పంతులు విగ్రహానికి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బృందా రవీంద్రనాథ్, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, కార్పొరేటర్లు అంబేద్కర్, దూపాటి వంశీ, షేక్ రోషన్, అచ్చాల వెంకటరెడ్డి, పడాల సుబ్బారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బత్తుల దేవానంద్, గీతామందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, విజయమాధవి, తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న అప్పిరెడ్డి తదితరులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు నేటి తరానికి ఆదర్శ ప్రాయులుగా నిలుస్తారని విశ్వవిద్యాలయ ఇన్చార్జి ఉపకులపతి ఆచార్య కె. గంగాధర రావు పేర్కొన్నారు. ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతి వేడుకలను నిర్వహించాలని అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో వర్సిటీలో ప్రకాశం పంతులకు ఘన నివాళులు అర్పించారు.

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి ఏపీఎస్పీ ఆరవ బెటాలియన్‌లో టంగుటూరి ప్రకాశం జయంతి వేడుకలు జరిగాయి. బెటాలియన్ కమాండెంట్ కే నగేష్ బాబు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-గుంటూరు :టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి ఎన్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రకాశం పంతులు నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకొని, స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. ప్రత్యేకాంధ్ర సాధనలో ముఖ్యపాత్ర పోషించాడని చెప్పారు.

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నివాళులర్పిస్తున్న విసి తదితరులు

31న గుంటూరు కౌన్సిల్ భేటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగర పాలక సంస్థ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం ఈనెల 31న ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్టు అధికారులు సభ్యులకు శుక్రవారం సమాచారం పంపారు. గత సమావేశంలో పెండింగ్‌లో ఉన్న అంశాలపై చర్చించడంతో పాటు పలు అంశాలను ఆమోదించించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరుగుతుందని అధికార వర్గాలు తెలిపాయి.

ప్రతి శుక్రవారం 'డ్రైడే' పాటించాలి

ప్రజాశక్తి - తెనాలి

ఫ్రై డే, డ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాజరు పేట జంపని కాలువ ప్రాంతంలో దోమల ద్వారా వ్యాపించే వివిధ రకాల వ్యాధుల పై అవగాహన నిర్వహించారు. మున్సిపల్ ఆరోగ్యాధికారిణి డాక్టర్ కారుమూరు హెలెన్ నిర్మల మాట్లాడుతు దోమలు ప్రజారోగ్యానికి ప్రథమ శత్రువులని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని, నీటి నిల్వలు లేకుండా తగు జాగ్రత్త వహించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో తెనాలి సహాయం మలేరియా అధికారి చిరసాని ప్రభాకర రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ షేక్ బిబిజాన్,ఆరోగ్య సిబ్బంది బాలచంద్రమౌళి, తెనాలి పట్టణ సబ్ యూనిట్ అధికారిశ్రీకంఠ ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

టాయిలెట్‌ల ఫొటోలు తియ్యడం నుంచి మినహాయింపు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి - తుళ్లూరు

పాఠశాలల్లో టాయిలెట్ల పరిశుభ్రత ఫోటోలను అప్ లోడ్ చేసే బాధ్యత నుంచి మినహాయింపు ఇవ్వాలని వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్ల పరిశుభ్రత ఫోటోలను అప్ లోడ్ చేసే బాధ్యతను విద్యాశాఖ గ్రామ వార్డు సచివాలయాలకు అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. సచివాలయాల్లో పనిచేసే ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్‌లు పాఠశాలల్లోని మరుగుదొడ్ల నిర్వహణకు సంబంధించిన ఫోటోలు తీసి ఇఎంఎంఎస్,/సి ఆర్ యాప్ లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. పాఠశాలల్లోని మరుగు దొడ్ల ఫోటోలు తియ్యమని ప్రభుత్వం ఇచ్చిన తాజా ఉత్తర్వుల నుంచి మినహాయింపు ఇవ్వాలని వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లు కోరుతున్నారు. ఈ మేరకు శుక్రవారం మండల విద్యాశాఖాధికారి రాజశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు.

అంబేద్కర్ భవన నిర్మాణం పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఏసీ కాలేజి ఎదురుగా ఉన్న అంబేద్కర్ భవనం పనులు పూర్తి చేయాలని దళిత, ప్రజా సంఘాల నాయకులు ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. భవనం నిర్మా ణం పూర్తి చేసి, గ్రూప్-1, 2 అభ్యర్థుల శిక్షణ కు ఉపయో గించే విధంగా తీర్చిదిద్దాలని, అలాగే కోడిగుడ్డు సత్రం హాస్టల్ పనులు పూర్తి చేసి, గురుకుల పాఠశాలగా మార్చి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని కోరారు. అదే విధంగా దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న దళిత క్రైస్తవులు స్మశాన వాటికి సమస్యను, తదితర సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఆయా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో భీమ్‌భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్, బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర కోఆర్డినేటర్ సాదు మాల్యాద్రి, బీసీ బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు. చాట్ల డెన్నిస్ రాయ్, వేంపాటి విజయలక్ష్మి తదితరులున్నారు.

ఎమ్మెల్యే రామాంజనేయులుకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజలకు పోలీసులకు మధ్య 'వారధి'

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రజలు ఘర్షణలకు దిగకుండా ప్రశాంత వాతావరణంలో కలిసి మెలసి జీవించాలని జిల్లా ఎస్పి సతీష్‌కుమార్ పిలుపునిచ్చారు. పోలీసు యంత్రాంగం మరియు ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేసే ప్రాథమిక లక్ష్యంతో "వారధి" అనే వినూత్న కార్యక్రమాన్ని రూపొందించిన ఎస్‌పి తొలిసారిగా వట్టిచెరుకూరు మండలంలోని కొర్నేపాడులో శుక్రవారం గ్రామస్తులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఘర్షణల వల్ల కలిగే నష్టాలు, మహిళపై జరిగే నేరాలు, రోడ్డు ప్రమాదాల వలన జరిగే నష్టాలు ,ఆన్లైన్ సైబర్ నేరాలు గురించి వీడియో ప్రొజెక్టర్ల ద్వారా వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో శాంతి కమిటీలు ఏర్పాటు చేస్తామని, శాంతిభద్రతల పరిరక్షణకు గ్రామస్తులు కృషి చేయాలన్నారు.

జిజిహెచ్ నాట్కోలో కొలొస్టమి కేంద్రం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో తొలిసారిగా ప్రభుత్వ ఆసుపత్రి నాట్కోలో కొలొస్టమి కేంద్రాన్ని ప్రారంభించినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. ఆసుపత్రిలో క్యాన్సర్ రోగులకు అవగాహనా కల్పించేందుకు కోలోప్లాస్ట్ కేర్ క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ కేంద్రం క్యాన్సర్ రోగులకు అవగాహన కల్పించేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. క్యాన్సర్ రోగులతో పాటు సాధారణ శస్త్ర చికిత్స చేసుకున్న రోగులకు అవగాహనా కల్పిస్తారని అయన వివరించారు. ఆస్పత్రి వైద్యులు డాక్టర్ దుర్గ ప్రసాద్, డాక్టర్ శివరాకృష్ణ , డాక్టర్ వెంకట రెడ్డి, యడ్లపాటి అశోక్ కుమార్, సురేష్, శేషంద్ర పాల్గొన్నారు.

రెడ్డిపాలెం రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

ప్రజాశక్తి-గుంటూరు

మహాత్మా గాంధీ ఇన్నర్ రింగు రోడ్డు నుండి న్యూ గుంటూరు రైల్వే స్టేషన్‌కు వెళ్లే రహదారి మరమ్మతులు చేపట్టాలని సిపియం నగర నాయకులు కె.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. ఇన్నర్ రింగు రోడ్డు నుండి రెడ్డిపాలెం వరకూ సిసి రోడ్డు కొంత మేర వేశారని, కానీ రెడ్డి పాలెం నుండి శారదా కాలనీ 31వ లైను వరకూ రోడ్డు గుంతల మయంగా ఉందన్నారు. దీంతో వాహనదారులు ఆ రోడ్డులో ప్రయాణించలేక పోతున్నారన్నారు. ముఖ్యంగా వర్షాలు పడినప్పుడు రోడ్డుపై నీరు చేరి, ఎక్కడ గుంటలు ఉన్నాయో కూడా అర్థం కావట్లేదన్నారు. కావున వెంటనే రోడ్డు నిర్మించాలని, తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టాలని కోరారు.

మాట్లాడుతున్న ప్రత్యూష సుబ్బారావు

అవరోధాలను ఎదుర్కొంటేనే గెలుపు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక టిజెపియస్ కళాశాలలో శుక్రవారం ఇంటర్ విద్యార్థులకు ' ప్రస్తుత విద్యా పరిసరాలలో విద్యార్థుల ప్రవర్తన' అనే అంశంపై ఒకరోజు ప్రేరణాత్మక కార్యక్రమం నిర్వహించారు. మనస్తత్వ నిపుణులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక స్పష్టమైన లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలని, లక్ష్య సాధన కోసం పట్టుదలతో శ్రమించాలన్నారు. ఇంటర్మీడియట్ చదివే వయస్సులో ఆకర్షణలు ఎక్కువగా ఉంటాయని, ఐనా వాటిని అధిగమించి లక్ష్యసాధనలో ముందుకు వెళ్లాలని చెప్పారు. కొంతమంది నిరుపేద కుటుంబంలో జన్మించినా ఒక ప్రణాళిక ప్రకారం కష్టపడి చదువుకుని జీవితాలలో అత్యున్నత శిఖరాలు చేరుకున్నారని, అటువంటి వారిని ప్రేరణగా తీసుకుని మీరు కూడా కష్టపడి చదివి అభివృద్ధి చెందాలన్నారు. కాలం చాలా విలువైనదని వున్న సమయాన్ని మీరు వినియోగించుకోవాలని, మీ విజయ సాధనలో అడ్డునిలిచే సెల్‌ఫోన్, టివి, సినిమాలు, చెడు స్నేహాలను దూరం పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండంట్ కె.వి.బ్రహ్మం, కళాశాల ప్రిన్సిపాల్ మేజర్ ఏ.బి.పి.మనోహర్, ఇంటర్మీడియట్ కోర్సుల ఇన్‌చార్జి జి.సురేష్‌కుమార్, అధ్యాపకులు అప్పారావు, జయశైలజ, కాశీరత్నం తదితరులు పాల్గొన్నారు.

కేరళ వరద బాధితులకు విద్యార్థుల సాయం

ప్రజాశక్తి - తెనాలి

కేరళ వరద బాధితుల సహాయార్థం స్థానిక మారీసుపేట ఎన్‌సిర్ఎం స్కూల్ విద్యార్థులు రూ. 17,671 విరాళాలను సేకరించారు. ఈ మొత్తాన్ని పాఠశాల ఉపాధ్యాయులు పి.భాస్కరరావు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి గుంటూరు కలెక్టరేట్ లో అందజేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులను ఆమె అభినందించి నట్లు ఆయన చెప్పారు.

కలెక్టర్ కు చెక్కును అందిస్తున్న భాస్కరరావు

విజ్ఞాన్స్ యూనివర్సిటీకి అబెట్ అక్రిడిటేషన్

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి ప్రతిష్టాత్మక యూఎస్ఏ బేస్డ్ అబెట్ (అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ) అక్రిడిటేషన్ లభించిందని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో కేవలం 12 యూనివర్సిటీలకు మాత్రమే అబెట్ అక్రిడిటేషన్ ఉందని, అందులో విజ్ఞాన్స్ యూనివర్సిటీ కూడా ఒకటని తెలియజేశారు. రెండు తెలుగు రాష్ట్రాలలో అబెట్ అక్రిడిటేషన్‌ను సాధించిన మొదటి యూనివర్సిటీగా విజ్ఞాన్ నిలిచిందన్నారు. యూనివర్సిటీలోని సీఎస్ఈ, ఈఈఈ, ఈసీఈ, మెకానికల్, బయోటెక్నాలజీ బ్రాంచ్‌లకు అబెట్ అక్రిడిటేషన్ 6 ఏళ్లపాటు లభించిందన్నారు. అమెరికా నుంచి వచ్చిన 10 మంది సభ్యులతో కూడిన తనిఖీ బృందం యూనివర్సిటీలో మూడు రోజులపాటు తనిఖీ నిర్వహించి అక్రిడిటేషన్‌ను అందించిందన్నారు. దీని వల్ల విదేశాలలో ఉన్నత విద్యతో పాటు ఉపాధి అవకాశాలు బాగా మెరుగవుతాయన్నారు. అక్రిడిటేషన్ పొందటంలో కృషి చేసిన ఐక్యూఏసీ సిబ్బందిని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వీసీ నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ ప్రత్యేకంగా అభినందించారు.

ఆర్‌విఆర్‌ను సందర్శించిన డిఎస్‌టి బృందం

ప్రజాశక్తి-గుంటూరు

అధ్యాపకులతో మాట్లాడుతున్న డిఎస్‌టి బృందం

అంకుర పరిశ్రమలు స్థాపించటానికి సిద్ధంగా ఉన్న ఆవిష్కర్తలను ప్రోత్సహించేందుకు అన్ని సౌకర్యాలతో ఆర్‌విఆర్ అండ్ జెసి ఐటిబిఐ సెంటర్ సిద్ధంగా ఉండటం శుభపరిణామమని సెంట్రల్ డిపార్ట్మెంట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ నవీన్ వశిష్ఠ అన్నారు. చౌడవరంలోని ఆర్‌విఆర్‌లో కేంద్ర ప్రభుత్వ సంస్థ సైన్స్ అండ్ టెక్నాలజీ సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంక్లూసివ్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ (ఐటిబిఐ) సెంటర్‌ను డిపార్ట్మెంట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రతినిధుల బృందం శుక్రవారం సందర్శించింది. ఈ సందర్భంగా వారు ఐటిబిఐ సెంటర్ నిర్మాణం, నూతన వస్తువుల, పరికరాల తయారీకి అవసరమైన వివిధ రకాల యంత్రాలు, మేకప్ స్పేస్, ఐడియేషన్ రూమ్స్, కాన్ఫరెన్స్ హాల్, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అనేక విద్యార్థి బృందాలు రూపొందించిన నూతన ఆవిష్కరణలను పరిశీలించి, వాటి పనితీరు, ఉపయోగాలను గురించి అడిగి తెలుసుకొన్నారు. దేశాన్ని స్టార్టప్ హబ్‌గా రూపొందించడమే లక్ష్యంగా, యువతలోని నైపుణ్యాన్ని ప్రోత్సహిస్తూ, ఐటిబిఐ సెంటర్ల ద్వారా అంకుర పరిశ్రమల స్థాపనల దిశగా, నూతన ఆవిష్కరణలకు అవసరమైన అవగాహన సదస్సులు, శిక్షణ అందించటంతోపాటు పరికరాల తయారీకి ఇగ్నీషిన్ గ్రాంట్ రూ.2 లక్షల నుండి రూ.10 లక్షల వరకు సమకూర్చడం జరుగుతుందని డైరెక్టర్ డాక్టర్ నవీన్ వశిష్ఠ పేర్కొన్నారు. విద్యార్థులను పరిశోధనలపైపు ప్రోత్సహించేందుకు తమ కళాశాల ఐటిబిఐ సెంటర్ వేదికగా ఉండటం గర్వకారణమని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

ర్యాంకర్లతో అన్నా నందకిషోర్, శ్రీలక్ష్మి

సిఎంఎ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు : ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సిఎంఎ ఇంటర్ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు రెండు ఆలిండియా టాప్ ర్యాంకులతోపాటు, అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధిం చారని సంస్థ చైర్మన్ అన్నా నందకిషోర్ తెలిపారు. సిఎంఎ ఇంటర్ విభాగంలో షేక్.ఇర్ఫాన్ 19వ ర్యాంకు, అన్నా ధీరజ్ 27వ ర్యాంకు సాధించారన్నారు. అలాగే డి.లక్ష్మీనరసింహ 800 మార్కు లకుగాను 460 మార్కులు, ఎన్.స్తుతి హర్షిత 448, టి.రూపశ్రీ 439, టి.వరలక్ష్మి 436 వంటి టాప్ మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను అన్నా నందకిషోర్, డైరెక్టర్ శ్రీలక్ష్మి, అధ్యాపకులు అభినందించారు.

ఉర్దూ బాలికోన్నత పాఠశాలను సందర్శించిన డిఇఒ

ప్రజాశక్తి-గుంటూరు : జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ శుక్రవారం స్థానిక చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు అందరూ సమయపాలన పాటించే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం తిని, నాణ్యత పరిశీలించారు. విద్యార్థులు అందరూ మధ్యాహ్న భోజనం తీసుకునే విధంగా అవ గాహన కల్పించాలని సూచించారు. నాణ్యత విషయంలో రాజీపడవద్దని చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎండి.ఖాసిం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న డిఇఒ

పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ

జిల్లాలో ప్రమాదకరమైన కేటగిరిలోని పరిశ్రమలలో ప్రమాదాలను నివారించేందుకు యాజమాన్యాలు రక్షణ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదకరమైన కేటగిరిలోని పరిశ్రమలలో రక్షణ ఏర్పాట్లను ఫ్యాక్టరీస్, కార్మిక శాఖ, విద్యుత్, అగ్నిమాపక శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తదితర శాఖలు నిర్వహించిన తనిఖీలలో పూర్తి వివరాలు నివేదిక అందించాలన్నారు. తనిఖీలో గుర్తించిన అంశాలపై పరిశ్రమలకు ఇచ్చిన సూచనలను యాజమాన్యలు నిర్దేశిత సమయంలో సరిచేసుకునేలా పర్యవేక్షించాలని, నిబంధనలు పాటించని పరిశ్రమలపై చర్యలకు సిఫార్సు చేయాలన్నారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న పరిశ్రమలకు సింగిల్ డెస్క్ పోర్టల్‌ను అనుసంధానం చేసుకొని సత్వరమే విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని, సింగిల్ డెస్క్‌లో పరిశ్రమల అనుమతుల ధరఖాస్తులు సంబంధిత శాఖలు సక్రమంగా వెరిఫికేషన్ చేసి పెండింగ్ లేకుండా నిర్దేశిత సంయంలో పరిష్కరించాలన్నారు. పీఎం విశ్వకర్మ యోజన ధరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించి అనుమతి మంజూరుకు నివేదిక ఇవ్వాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఔత్సహిక పారిశ్రామికవేత్తలకు రవాణా వాహనాలకే కాకుండా వస్తువుల ఉత్పత్తి యూనిట్ల ఎర్పాటుకు బ్యాంకు రుణాలు అందించేలా పరిశ్రమల శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. యువ ఎస్సీ, ఎస్టీ ఔత్సహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు బ్యాంకర్లు ప్రత్యేకంగా డీపీఆర్ ప్రజంటేషన్ కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో కోల్డ్‌స్టోరేజీ, చిల్లీస్ వ్యాపారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు తెలిపిన అంశాలపై సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో 24 ఎంఎస్ఎంఈ పరిశ్రమలకు పెట్టుబడి సబ్సీడీ, రీయింబర్స్మెంట్ ఆఫ్ ఇంట్రస్ట్ సబ్సీడీ, రీయింబర్స్మెంట్ ఆఫ్ పవర్ కాస్ట్ సబ్సీడీకి సంబంధించి రూ.1,77,13,524 మంజూరు చేస్తూ సమావేశంలో కలెక్టర్ ఆమోదించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు ఆర్.వెంకట్రావు, ఉపసంచాలకులు ఎం.సుధాకరరావు, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ డిడి మదుసూదన్, ఎల్‌డిఎం మహిపాల్ రెడ్డి, జిల్లా భూగర్భ జలవనరుల శాఖ డిడి వందనం, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివకుమార్‌రెడ్డి, కార్మిక శాఖ సహాయక కమిషనరు కృష్ణవేణి పాల్గొన్నారు.

మలినేనిలో ముగిసిన ఇండక్షన్ ప్రోగ్రామ్

ప్రజాశక్తి-గుంటూరు

పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో గత 21 రోజులుగా మొదటి సంవత్సర విద్యార్థులకు నిర్వహిస్తున్న ఇండక్షన్ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఐసిటిఇ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్దా చంద్రశేఖర్, నెక్స్‌జన్ స్కూల్స్ డైరెక్టర్ శ్రీకాంత్ కోగంటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుద్దా చంద్రశేఖర్ మాట్లాడుతూ నేటి యువత విదేశాలలో ఎక్కువగా స్థిరపడుతున్నారని, ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లినా మాతృ భూమిని మర్చిపోకూడదని అన్నారు. భారత ప్రభుత్వం ఎఐసిటిఇ ద్వారా విద్యార్థులకి ఆర్థిక ప్రోత్సాహం ఇస్తుందని, వాటిని వినియోగించుకోవాలని సూచించారు. కోగంటి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సమాజంపై అవగాహన పెంచుకోవాలన్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంటర్మీడియట్‌లో అకడమిక్స్‌కు మాత్రమే ప్రాముఖ్యత ఉంటుందనీ, కానీ ఇంజినీరింగ్‌లో కొత్త టెక్నాలజీ, వత్తినైపుణ్య శిక్షణ, కమ్యూనికేషన్ స్కిల్స్ మీద దష్టి పెట్టాలని తెలిపారు. కళాశాలలో వివిధ స్టూడెంట్స్ క్లబ్స్ ద్వారా విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొంది స్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా గరుడ ఏరోస్పేస్‌తో మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాల చేసుకున్న అవగాహన ఒప్పంద పత్రాన్ని విడుదల చేశారు. సిఎస్ఇ విభాగం నిర్వహిస్తున్న జనరేటివ్ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ - ఐడియాతోన్ కార్యక్రమాని లాంఛనంగా ప్రారం భిం చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు, డీన్స్ డాక్టర్ పోపూరి రమేష్‌బాబు, ప్రొఫెసర్ జంపాని కిషోర్‌బాబు పాల్గొన్నారు.

గరుడ ఏరోస్పేస్‌తో చేసుకున్న ఒప్పంద పత్రాన్ని విడుదల చేస్తున్న పెరుమాళ్లు తదితరులు

ప్రజాశక్తి వార్షికోత్సవ సంచికను ఆవిష్కరించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు, సిబ్బందికి కలెక్టర్ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రజాశక్తి సిటీ ఇన్‌చార్జి కె.సుధీర్, సిబ్బంది శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

సంచికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

మాట్లాడుతున్న సఖి సెంటర్ నిర్వాహకులు

బాలికా రక్షణ చట్టాలపై ఉర్దూ హైస్కూల్లో అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక పాతబస్టాండ్ వద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సఖి వన్‌స్టాప్ సెంటర్, ప్రజ్వల కమ్యునిటీ డెవలప్‌మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు బాలికా సంరక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు సిద్దిఖ్ సహకారంతో నిర్వహించారు. 100 రోజుల మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా సఖి అడ్మినిస్ట్రేషన్ అడ్మిన్ బి.గోపి శాంతి వన్ స్టాప్ సెంటర్ గురించి, మహిళలు హెల్ప్‌లైన్ గురించి, శక్తి సదన్, శక్తి నివాస్ గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ తదితర అంశాల గురించి వివరించారు. గౌరిశిరీష మాట్లాడుతూ ప్రస్తుతం పిల్లల నుండి పెద్ద వారి వరకూ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలన్నారు. ఫోన్లు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. 18ఏళ్ళు నిండకుండా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసుంధర, శాంతి, పాఠశాల వైస్ చైర్మన్, పి.సి.డి.యస్ అధ్యక్షులు పి. గౌరిశిరీష పాల్గొన్నారు.

ప్రపంచ పోటీలకు ఎంపికైన మహిళలు లిఫ్టర్లతో సందాని

28 నుండి ప్రపంచ పవర్ లిఫ్టింగ్ పోటీలు

గుంటూరు జిల్లా నుండి ఇద్దరు ఎంపిక

ప్రజాశక్తి - మంగళగిరి

ఈనెల 28వ తేదీ నుండి వచ్చే నెల 8 తేదీ వరకు మాల్తా దేశంలో జరిగే వరల్డ్ సబ్ జూనియర్, జూనియర్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొనే భారతదేశ జట్టు లో గుంటూరు జిల్లాకు చెందిన ఇద్దరు మహిళల పవర్ లిఫ్టర్లు సబ్ జూనియర్ విభాగంలో ఎంపికైనట్లు గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కమ్మాకుల విజయ భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని తెలియజేశారు. జూనియర్ వరల్డ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు తెనాలి పట్టణానికి చెందిన ఎం. షానూన్ 43 కిలోలు జూనియర్ విభాగంలో మంగళగిరి పట్టణానికి చెందిన షేక్ సాదియా అల్మాస్ 57 కేజీలు జూనియర్ భాగంలో పోటీ పడతారని తెలియజేశారు. ఎం. షానున్ తెనాలి క్విక్ జిమ్ నందు అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ కోచ్ ఘట్టమనేని సాయి రేవతి వద్ద శిక్షణ పొందుతున్నారని అలాగే మంగళగిరి చెందిన షేక్ సాదియా అల్మాస్ ఫిట్ జూన్ జిమ్ నందు సంధాని అకాడమీలో అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ కోచ్ షేక్ సంధాని వద్ద పొందుతున్నారు అని గుంటూరు జిల్లా పవర్ రేటింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయ భాస్కర రావు తెలియజేశారు.